File Copy
Public Relations

302979

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 184

విజయవాడ, సోమవారం 7—10—1968 THE ANDHRA PATRIKA ఉదయం ★★★ 6 పుటలు : 12 పైసలు





ప్రస్తుత క్లిష్ట సమస్యల పరిష్కారానికి గాంధీజీ సిద్ధాంతాలే మార్గం

విజయవాడలో గాంధీ స్థూపాన్ని ఆవిష్కరిస్తూ రాష్ట్రపతి ఉద్బోధ

మహాత్ముని కలలుగన్న "సంపూర్ణ స్వరాజ్య" లక్ష్యసాధనకు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి

స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖపాత్ర వహించిన విజయవాడలో స్మారక చిహ్నం ఏర్పాటు సముచితం

విజయవాడ, అక్టోబరు 6:

"భారతప్రజలు, గాంధీమహాత్ముని మహత్తర ప్రబోధాలను అనుసరించి, సాధ్యమైనంత వరకు జీవితంలో అనువర్తింపజేసుకుంటే, మనం ఈనాడు ఎదుర్కొంటున్న క్లిష్టసమస్యలను తేలికగా అధిగమించగలము. మన మహత్తర సంప్రదాయాలకు దీటైనరీతిగా సుఖప్రదమైన భవిష్యత్తును నిర్మించుకోగలము" అని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

విజయవాడ నగర కేంద్రభాగంలో గల గాంధీపర్వతంపై నిర్మించబడిన 52 అడుగుల ఎత్తు గల గాంధీ స్థూపానికి రాష్ట్రపతి నేడు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ పైవిధంగా పేర్కొన్నారు.

రాష్ట్రపతి డాక్టర్ హుసేన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, రాజకీయ, ఆర్థిక, లేదా సాంస్కృతికమైన అన్ని రకాల దోపిడీ పద్ధతులను నిరాకరించే నైతిక శాసనంపట్ల గాంధీజీకి గాఢ విశ్వాసం కలదని, నైతిక శాసనానికే ప్రాధాన్యమివ్వాలని ఆయన నిరంతరం నొక్కి చెప్పేవారని తెలిపారు.

ఒక వ్యక్తి మరొక వ్యక్తిపైనా, ఒక వర్గం మరొక వర్గంమీదా పెత్తనం చెలాయించే దుష్ట విధానాన్నికూడా ఆయన నిరసించారని చెప్పారు.

'న్యాయం, అహింస ప్రాతిపదికగాగల కార్యచరణే పవిత్రమైన మార్గమని, దీనికి మారు పేరు 'ప్రేమ' అని గాంధిజి విశ్వసించారు. కరుణకు అహింసకు ప్రాధాన్యత నిచ్చారు. ఆయన నిర్వహించిన ప్రజాస్వామ్యం నిరుపేదలకు, అట్టడుగువారు సర్వులు ప్రజలకు సంక్షేమానికి పూర్తి వాడుకు ఇస్తుంది అని రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

ఏ సంస్కరణగాని బలహీనులకు ప్రయోజనకరమైనదిగా ఉండాలి. న్యాయసమ్మతమైన జీవిత ప్రమాణం, సంస్కృతి లేచ్చుడుగా ఆధ్యాత్మికంగాను, భౌతికంగాను అభివృద్ధి ప్రజలు బాధపడుతున్నప్పుడు అది నిజమైన 'స్వరాజ్యం' కాజాలదని మహాత్ముడు పేర్కొన్నారు.

అంతేకాక అన్ని మతాల మధ్య సమైక్యత అవసరమని గాంధిజీ విశ్వసించారు. ఈ మహత్తరమైన ప్రబోధాలను ఈనాడు మనం అనుసరించడం అత్యవసరం.

రాష్ట్రపతి ప్రసంగం పూర్తి పాటు :

గాంధి స్థూపానికి ప్రారంభోత్సవం జరుపవలసిందిగా నన్ను ఆహ్వానించినందుకు విజయవాడ గాంధి హిల్ సొసైటీకి, ప్రత్యేకించి డాక్టర్ కె.ఎల్. రావుకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ ఉత్సవంలో పాల్గొనడం గౌరవప్రదమైన విషయమని భావిస్తున్నాను.

మనదేశం సాగించిన స్వాతంత్ర్య సమరంలో విజయవాడకు ప్రముఖమైన, ప్రత్యేకమైన స్థానం ఉన్నది. గాంధి మహాత్ముని నిజ జీవితంలోకూడా ఈ పట్టణానికి ప్రముఖస్థానం ఉన్నది. దాదాపు 47 సంవత్సరాల నాడు కాంగ్రెసు వర్కింగు కమిటీ, అఖిలభారత కాంగ్రెసు కమిటీ 1921 మార్చి 31వ తేదీన, ఏప్రిల్ ఒకటవ తేదీన ఈ విజయవాడపట్టణంలో సమావేశాలు జరిపి, చారిత్రాత్మకమైన కొన్ని నిర్ణయాలు తీసుకున్నాయి. ఈ నిర్ణయాలు దేశ రాజకీయ జీవితంలో నూతనాధ్యాయం ప్రారంభించాయి

ఈ విజయవాడ సమావేశంలోనే, కాం

(మిగతా 6 వ పేజీలో)



విజయవాడలో గాంధిపర్వతంపై మహాత్ముని స్మారకచిహ్నంగా నిర్మించిన స్థూపాన్ని రాష్ట్రపతి 6 వ తేదీ ఆవిష్కరించారు. ఆ సందర్భంలో జరిగిన సభావేదికపై రాష్ట్రపతి శ్రీ జాకీర్‌హుసేన్‌ను రాష్ట్రగవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప గారలను ఈ చిత్రంలో చూడవచ్చు.

ఆంధ్రలో పరిశ్రమల అభివృద్ధికి చర్యలు

ఉన్నతాధికార సమావేశం సిఫార్సులు: రాష్ట్రప్రభుత్వంచే పరిశీలన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి హైదరాబాద్ అక్టోబర్ 6

పారిశ్రామికంగా రాష్ట్రం మరింత త్వరితగతిన అభివృద్ధి చెందడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరికొన్ని కట్టుదిట్టమైన చర్యలను గురించి పరిశీలిస్తున్నది.

ధనిక వర్గాలను, దేశంలోని ప్రముఖ పారిశ్రామికులను, బాగా ఆకర్షించడానికి ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు నెలకొల్పితే లాభదాయకంగానే ఉంటుందనే విశ్వాసం వారిలో కలిగించడానికి ఈ అడుగు ప్రోత్సాహక చర్యలను ఒక ఉన్నతాధికార సమావేశం ఇటీవలనే ప్రభుత్వానికి సూచించిందని అధికారికంగా తెలుస్తున్నది.

పారిశ్రామిక వాడలలో అద్దెలు తగ్గించడం, పరిశ్రమలకు సరఫరా అయ్యే విద్యుత్తును సబ్సిడీ రేట్లకు అందజేయటం, ఈ సూచనలలో ఉన్నాయి. ముడి సరుకుపైన విధిస్తున్న అమ్మకంపన్నుకూడా తక్కువ చేయాలని వారు సూచించారు.

ఇప్పటి వరకు పారిశ్రామిక వాడలలో చదరపు అడుగుకు 16 పైసల చొప్పున వసూలు చేయడం జరుగుతున్నది. దీనిని ఎనిమిది పైసలకు తగ్గించడం సమంజసమని అధికారుల

(మిగతా 5 వ పేజీలో)

హెచ్.ఎస్.సి. ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలు

ఇంగ్లీషు పాఠ్యపుస్తకం నుంచి రెండు పాఠాలు మినహాయింపు

బందరు, అక్టోబర్ 6 : 1969లో పరీక్షకు కూర్చునే ఎస్.ఎస్.ఎల్.సి., హెచ్.ఎస్.సి. విద్యార్థులకు హయ్యర్ సెకెండరీ, మరి పర్వస్ పాఠశాలలో 11వ తరగతి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఇంగ్లీషు పాఠ్యపుస్తకంలోని ఈ దిగువ రెండుపాఠాలను మినహాయిస్తూ విద్యాశాఖ డైరెక్టరు ఉత్తరులు జారీ చేశారు. పద్యభాగం —ఆల్ రెడీస్ ఆఫ్ మై మదర్స్ పిక్చర్ (ఎలియం కౌపర్) గద్యభాగం — ది వింటర్స్ టేల్ (వాల్టర్ అండ్ మెరిలాంబ్) (స్వ.వి.)

అమెరికా అధ్యయన కేంద్రం

రాష్ట్రపతి సందర్శన

హైదరాబాదు, అక్టోబరు 6 : రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడిక్కడ అమెరికా అధ్యయన పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. భారతీయ విశ్వవిద్యాలయాలలో అమెరికాకు సంబంధించిన విషయాల అధ్యయనాన్ని ప్రోత్సహించే కేంద్రం దేశంలో ఇది ఒక్కటే.

ప్రత్యేక సలహాదారుడు, భారతలోని అమెరికా విద్యా సంస్థ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఆలిస్ రెడీ కేంద్రం అధ్యక్షులను, ఆశయాలను రాష్ట్రపతికి వివరించారు. శ్రీమతి, శ్రీ దేశముఖ్‌లు కూడా కేంద్రానికి వచ్చారు.

అమెరికా జీవనానికి సంబంధించిన 30 వేల పుస్తకాలు ఈ కేంద్రంలో ఉన్నాయి. అరుగురు పండితులు వివిధ అంశాలపై పరిశోధన జరుపుతున్నారు.

రాజభవన్‌లో జింద్ దిలాస్ ఇచ్ ఢిలాస్—ఇ—హైదరాబాద్ వారు ఉర్దూలో సమర్పించిన సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాన్ని రాష్ట్రపతి తిలకించారు. (యు.ఎన్.ఐ.)

ఉన్నతస్థాయిలో మార్పులు వస్తేనే దుస్థితినుంచి విముక్తి

రాజా హెచ్చరిక: ప్రభుత్వ లోపాలపై స్వతంత్రపార్టీ నిర్మాత తీవ్ర విమర్శ

స్వతంత్రనగర్, (భువనేశ్వర్) అక్టోబర్ 6:

పార్టీలో "చీలికలు తెచ్చి, విభేదాలు ప్రదర్శించవలసిన సమయం ఇది ఎంతమాత్రం కాదు"ని స్వతంత్రపార్టీ వ్యవస్థాపకులు శ్రీ సి. రాజగోపాలాచారి తమ పార్టీ సభ్యులకు నేడు హెచ్చరిక చేశారు.

నవ్యమైన జాతీయ అర్థవ్యవస్థ, విధానాలు గల ఏకైక రాజకీయ పక్షం స్వతంత్ర పార్టీయేనని, పన్నులు ప్రభుత్వ ఖర్చులు విదేశాంగ విధానం విషయంలోనూ, ప్రభుత్వానికి, పౌరులకు అధికార బాధ్యతల సంబంధి విషయంలోనూ, తమ పార్టీ సరియైన సూత్రాలను ఆమోదించిందని కూడా ఆయన స్వతంత్ర పార్టీ ఐదవ వార్షిక మహాసభలో ప్రారంభోపన్యాసంచేస్తూ అన్నారు.

"మేము అధికారంకోసం ప్రాకులాడటం లేదు. అయితే ఎవరు అధికారంలో ఉన్నా ఈ సూత్రాలను ఆమోదించాలని మేము కోరుతున్నాం. ప్రజలకు విద్యాసంబంధమైన కనీస కష్టతరమైన లక్ష్యంకోసమే మా పార్టీ పాటుపడుతోంది. స్వతంత్రమైన నవర్ ప్రభుత్వం అనుసరించదగు సరియైన సూత్రాలకు సర్వత్రా ఆమోదం లభించేవరకు నిరంతరాయంగా వాటిని ప్రచారం చేసేందుకు మనం సమైక్యంగా ఉండాలి." అని కూడా రాజాజీ ఉద్ఘాటించారు.

దేశంలో ఈనాడు నెలకొన్న ఆర్థిక పరిస్థితిని ప్రస్తావించి, ప్రభుత్వం కళ్లుమూసుకుని వ్యవహరించడానికిగాని "కలవరి పెట్టే ఆలోచనలనుంచి తప్పించుకునేందుకు విదేశాలలో సరదాగా తిరగడానికి"గాని ఇక ఎంతమాత్రం వీలులేదని ఆయన అన్నారు.

"పార్టీలోనూ, పిడివాదంతోనూ నిమిత్తం లేని సరిపోలా ధ్యంతాంగానికి ప్రభుత్వం అవకాశం ఇవ్వాలి. ఇది శాంతియుతంగా, ఎలాంటి ఉద్యమం ఆవశ్యకత లేకుండా స్వచ్ఛందమైన ఏర్పాటుపై జరగాలి. మనం స్వయంగా సృష్టించుకున్న దివాళాకోరు పరిస్థితినుంచి తప్పించుకునేందుకు తీవ్రమైన చర్యలు అవసరం. ఇందుకు ఉన్నతస్థాయిలో

(మిగతా 6 వ పేజీలో)

డేవిస్‌కప్ ఫైనల్స్‌కు భారత్ చేరిక

సెమీ ఫైనల్స్‌లో జర్మనీపై విజయం

మ్యూనిచ్, అక్టోబర్ 6:

ఇక్కడ జరుగుతున్న అంతర్ మండలం డేవిస్‌కప్ టెన్నిస్ సెమీ ఫైనల్స్‌లో భారత్, పశ్చిమ జర్మనీపై 3-1 మ్యాచ్‌ల అధిక్యత సంపాదించి ఫైనల్స్‌లో అమెరికాతో పోటీచేసే అర్హతను సంపాదించుకున్నది.

నేడు సింగిల్స్‌లో భారత్ ఆటగాడు రామనాథన్ కృష్ణన్ పశ్చిమ జర్మనీ ఆటగాడు ఇంగ్ బకింగ్‌పై గెలుపొందాడు. నిన్న డబుల్స్ పోటీలోను, మొన్న ఒక సింగిల్స్ పోటీలోను భారత్ గెలుపొందినది. ఒక సింగిల్స్ పోటీలో జర్మనీ గెలిచింది.

విచిత్ర పరిస్థితులలో సలంగురి మృతి

తురుముండీగ్రామంలో సంఘటన పోలీసులచే ఎరాపు

హైదరాబాద్, అక్టోబర్ 6: విశాఖపట్నం ఏజన్సీ ప్రాంతంలోని తురుముండి గ్రామంలో పంగనవారం నాడు సలంగురి మృత దేహాలు కనుగొనడం జరిగింది నేడిక్కడికి అందిన పోలీసు సమాచారంద్వారా తెలుస్తోంది.

పోలీస్ సమాచారం ప్రకారం కొంతమంది గురుతెలియని వ్యక్తులు ఒక ఇంట్లోకి ప్రవేశించగా తోడు పడుకొనివున్న స్త్రీ కేకలు వేసింది. ఆ కేకలు విడంలోనే ప్రక్క ఇంటి గున్నమ్మ తన పిల్లలతో బయటికి వచ్చి సహాయం కోసం కేకలు వేసింది. ఆమె తన ఇంటివైపుకు తిరిగి వచ్చేసరికి ఆమె ఇల్లు, ప్రక్క ఇల్లు కూడా మంటలతో కనిపించాయి.

ఆ ప్రక్క ఇంట్లో వున్న స్త్రీ మృత దేహం కూడా అచేతనంగా కనిపించింది. వెంటనే గున్నమ్మ భర్తతో చెప్పడానికి పొలాంవైపుకు వెళ్లగా, అక్కడ తన భర్త కూడా చనిపోయివుండడం తెలుసుకున్నది. ఆమె కొంతదూరం వెళ్లగా ప్రక్క ఇంటి ఆమె భర్త, మరి ఒక వ్యక్తి మృతి దేహం కూడా అక్కడ కనిపించాయి. వారి శరీరం పైన రక్తమైన గాయాలు వున్నాయంట.





జిల్లా పరిషత్తు - కృష్ణా

కృష్ణాజిల్లా పరిషత్తు అధికార ప్రాంతములోని జిల్లా స్థాయిలోగల ఉద్యోగులకున్నూ, మరియు కృష్ణాజిల్లాలోని అనేక పంచాయతీ సమితులందున్నూ గల యీ క్రింద వివరించిన ఉద్యోగములలో పని చేయుటకు తగిన అర్హతలు గలవారి నుండి 25—10—1968 వ తేదీ వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హులుగా భావించబడిన అభ్యర్థులు పిలువబడినపుడు తమ స్వంత ఖర్చుపైన కృష్ణా జిల్లాపరిషత్తు ఆఫీసునందుగాని మరి యే యితర చోటగాని డిస్ట్రిక్టు సెలెక్షన్ కమిటీ ముందు యింటర్వ్యూకు హాజరగుటకై సిద్ధముగా నుండవలెను. కృష్ణాజిల్లా పరిషత్ యేర్పడినప్పటి నుండియు, లేదా పరోక్షముగా పని చేయుచున్న సిబ్బంది కూడా యింటర్వ్యూకు దరఖాస్తులు క్రమపద్ధతిలో నిబంధనల ప్రకారము పెట్టుకొనవలెను. సెలక్షన్ కమిటీచే ఎన్నిక చేయబడని యెడల వారు ఉద్యోగముల నుండి తొలగింపబడెదరు. ఎన్నుకొనబడిన అభ్యర్థులు నిర్ణయింపబడిన శిక్షణను, నిర్ణయింపబడిన ప్రదేశములో పొందవలసి యుండును.

దరఖాస్తులు సాదా కాగితముపైన వారి స్వదస్తూరిలో యీ క్రింద తెలుపబడిన వివరములు కలిగియుండవలెను.
"ఉదా————————" ఉద్యోగమునకు దరఖాస్తు.

1. దరఖాస్తుదారుని పూర్తిపేరు (పెద్ద అక్షరములలో)
2. తండ్రిపేరు.
3. ప్రస్తుత చిరునామా.
4. శాశ్వత చిరునామా.
5. పుట్టిన తేది, స్థలము
6. విద్యార్హతలు :
   (ఎ) సాధారణ విద్యార్హతలు.
   (బి) వృత్తి (లేక) సాంకేతిక విద్యార్హతలు.
7. కులము (షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు తెగలు మరియు వెనుకబడిన తరగతికి చెందియున్నచో వివరములు తెలుపవలెను.)
8. గడచిన 5 సం.లలో అభ్యర్థి ఒక యేడాది కంటే, అధికకాలము పున్న చిరునామా.
9. ఇదివరకు ఉద్యోగము చేసియున్న యెడల వివరములు.
10. అభ్యర్థి సంతకము.

దరఖాస్తులు "సెక్రటరీ, జిల్లాపరిషత్తు, కృష్ణా, చింతలపూడి పోస్టు" వారికి పంపవలెను. దరఖాస్తు కవరు పైన ".....ఉద్యోగమునకు ఎన్నుకొనుటకు దరఖాస్తు" అని వ్రాయవలెను దరఖాస్తుతో బెట్టిమోదియల్సు యొక్క నకళ్లు మాత్రమే, గెజిటెడ్ ఆఫీసరు గారిచే ధృవపర్చబడినవి జతపర్చి పంపవలెను. విద్యార్హతలు, వయోపరిమితి, ఒక్కొక్క ఉద్యోగమునకు నిర్ణయింపబడిన షరతులు, నిబంధనలు, ఆ యా ఉద్యోగమునకు యెదురుగా వివరింపబడి యున్నవి.

ప్రతి దరఖాస్తుదారు రూ. 5/— ల (అయిదు రూపాయలు) రుసుము ప్రభుత్వ ఖజానాలో దేవియుండైనను, లేక కృష్ణాజిల్లాలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యందుగాని "కృష్ణా జిల్లాపరిషత్ జనరల్ ఫండు" ఖాతాకు జమకట్టి చలానాను దరఖాస్తుతో జతపర్చి పంపవలెను. పోస్టలు ఆర్డర్లుగాని, మనియార్డర్లుగాని అంగీకరింపబడవు. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు కొండజాతుల లేక వెనుకబడిన తరగతులకు చెందిన దరఖాస్తుదారులు ఫీజు చెల్లించవలసిన రుసుము లేదు. పై మూడు తరగతులకు చెందిన వారికి వయో పరిమితి కూడా మరొక అయిదు సంవత్సరములకు పెంచబడును. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు కొండజాతులు, వెనుకబడిన తరగతులకు చెందిన దరఖాస్తుదారులు తమ ప్రాంతములోని తహశీలుదారు లేక డిప్యూటి తహశీలుదారు నుండి పొందిన క్యాస్టు సర్టిఫికేట్‌ను జతపర్చవలెను. పైన తెలిపిన విధముగా పూర్తిచేసి పంపిన దరఖాస్తులు గమనింపబడవు. గవర్నమెంటు సంస్థలలోను, స్థానిక సంస్థలలోను లేక యితర మేనేజిమెంటు సంస్థలలోను పని చేయుచున్నవారు తమ దరఖాస్తులను తమ అధికారులద్వారా పంపుకొనవలెను. పంచాయతీ సమితి ఆఫీసులందు, జిల్లాపరిషత్ సంస్థలయందు తాత్కాలికముగా పని చేయుచున్న అభ్యర్థులును తమ దరఖాస్తులను పైన వివరించిన పద్ధతులలో తమ తమ ఆఫీసుల అధికార్లద్వారా సకాలములో చేరునట్లు పంపవలెను.

క్రమ సం.	ఉద్యోగము యొక్క పేరు	నుమారు ఖాళీల సంఖ్య	జీతం స్కేలు	వయస్సు పరిమితి 1—10—1968 నాటికి	విద్యార్హతలు
(1)	(2)	(3)	(4)	(5)	(6)
1.	లోయరు డివిజను గుమాస్తాలు.	3	80—4—100—5—150. మరియు మామూలు కరువుభత్యం	18—30 సం. మధ్య	ఎస్. ఎస్. ఎల్. సి. లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై పుండవలెను.
2.	పీడ్ స్టోర్సు గుమాస్తాలు.	1	డిటో	డిటో	డిటో షరా:— అయిటము నం. 2 క్రింద ఎన్నుకొన్న అభ్యర్థులు క్యాష్ సెక్యూరిటీ రు. 200 లు చెల్లించవలెను. మరియు బాధ్యతగల యిద్దరు వ్యక్తులు స్వంతపూచీమీద ఒక్కొక్కరు రు. 250 లకు హామీ ఇవ్వవలెను.
3.	ఇంగ్లీషు టైపిస్టులు.	2	డిటో ప్రత్యేక అలవెన్సు రూ. 10 —	18—30 సం. మధ్య	యస్. యస్. ఎల్. సి. దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులై పుండి మరియు టైపు రైటింగు హయ్యరు గ్రేడు ప్యాసై యుండవలెను.
4.	క్లరికలు అటెండర్లు.	9	60—2—80 మరియు మామూలు కరువు భత్యం.	డిటో	మూడవ ఫారం (8 వ తరగతి) నందు ఉత్తీర్ణులై యుండవలెను.
5.	కాంపౌండర్లు.	8	80—4—100—5—135. మరియు మామూలు కరువుభత్యం	18—40 సం. మధ్య	ఆర్యోవతికి కాంపౌండర్ల ట్రైనింగు అయి పుండవలెను.
6.	రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్లు. (ఆయుర్వేదిక్)	14	నెలకు 120 — సబ్సిడీ మాత్రమే.	18—60 సం. మధ్య	'ఏ' క్లాసు:— జి. సి.ఎ.ఎం. జి. సి. ఎ. ఎమ్., బి. ఎ. ఎమ్. హెచ్. లేక ఎల్. ఎ. యం. ప్యాసు అయి పుండవలెను. 'బి' క్లాసు:— గవర్నమెంటు వారిచే గుర్తించబడిన బోధనా సంస్థలలో శిక్షణ పొంది యుండవలెను.
7.	రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్లు. (అలోపతిక్)	2	నెలకు 120 — సబ్సిడీ మాత్రమే.	డిటో	ఎం. బి. బి. యస్., ఎల్. ఎ. ఎమ్. లేక జి. సి. ఎ. యం. మద్రాసు పరీక్షలో ఉత్తీర్ణులై పుండవలెను.
8.	మెడికలు ఆఫీసర్లు. (ఆయుర్వేదిక్)	2	180—10—210—15—320. మరియు మామూలు కరువుభత్యం	18—35 సం. మధ్య	యల్. ఎ. యం., బి. సి. ఎ., యం. బి. ఎ. ఎం. ఎస్. లేక జి. సి. ఎ. ఎం. పరీక్షలలో ఉత్తీర్ణులై యుండవలెను.
9.	మెడికలు ఆఫీసర్లు. (అలోపతిక్)	1	220—10—290—15—425 మరియు మామూలు కరువుభత్యం	డిటో	ఎం. బి. బి. ఎస్., ఎల్. ఎం. పి. లేక జి. సి. ఎ. ఎం. (మద్రాసు).
10.	రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్లు. (హోమియోపతిక్)	2	నెలకు 120/— సబ్సిడీ మాత్రమే.	18—60 సం. మధ్య	గవర్నమెంటువారిచే గుర్తించబడిన హోమియోపతిక్ సర్టిఫికేటు పొందియుండి, రిజిస్ట్రేషను పొందియుండవలెను.
11.	యల్.టి. అసిస్టెంట్లు. (లెక్కలు)	51	130—5—155—7½—200 10—250. మరియూ, మామూలు కరువుభత్యం మూడు అడ్వాన్సు ఇంక్రిమెంటులు.	18—55 సం. మధ్య	ఎ. ఎ. (లెక్కలు సబ్సిడీ) మరియు బి. ఎ. గాని, బి. యిడిగాని ఉత్తీర్ణులై పుండవలెను.
12.	యల్. టి. ఉపాధ్యాయులు. (సైన్సు)	63	డిటో	డిటో	బి. ఎ. (సైన్సు మెయిన్) బి. ఎస్‌సి. మరియు ఎల్. టి. లేదా బి. యిడి., బి. టి. ఆ యా సబ్జక్టులతో..
13.	యల్. టి. ఉపాధ్యాయులు. (సోషల్)	17	130—5—155—7½—200—10—250. మరియు మామూలు కరువు భత్యం, మూడు అడ్వాన్సు ఇంక్రిమెంటులు.	డిటో	బి. ఎ. (హిస్టరీ మెయిన్) లేదా ఎకనామిక్సు మెయిన్ మరియు ఎల్. టి., బి. యిడి. లేదా బి. టి. (టెక్స్ట్.
14.	తెలుగు పండితులు. (గ్రేడు—1.	12	130—5—155—7½—200—10—250.	డిటో	వోరియంటల్ మరియు పండిట్సు ట్రయినింగు లేదా బి. ఎ. (తెలుగు స్పెషల్ మరియు సెకండరీ గ్రేడు ట్రయినింగు లేదా బి. ఇడి. అయి పుండవలెను.
15.	తెలుగు పండితులు. (గ్రేడు—2.	150	100—5—135.	డిటో	వోరియంటల్ టైటిల్ మరియు బి. ఎ. (తెలుగు స్పెషల్).
16.	సంస్కృత పండితులు. (గ్రేడు—2.	2	100—5—135.	డిటో	సంస్కృతములో వోరియంటల్ టైటిల్.
17.	హిందీ పండితులు. (గ్రేడు—2.	14	100—5—135.	డిటో	(1) మద్రాసు దక్షిణ భారత హిందీ ప్రచారిణీ సభ్య సంస్థ క్రింద నిర్వహించబడిన పరీక్షలలో, రాష్ట్రభాష విశారద ప్యాసుకావలెను. మరియు విద్యాశాఖ డైరెక్టర నిర్ణయ ప్రకారముగా. (2) హిందీ పండిట్ లేక సెకండరీ గ్రేడు ట్రయినింగు లేక సీనియర్ లేక జూనియర్ లేక్ ట్రయినింగు లేక హైయ్యర్ ఎలిమెంటరీ గ్రేడు టైపింగు, టి. టి. సి. హోల్డరు అయి పుండవలెను.
18.	ఉర్దూ మున్షీ.	1	100—5 135	డిటో	ఉర్దూలో వోరియంటల్ టైటిల్. (ఆదిబ్.వ.నబిల్)
19.	డ్రాయింగు టీచర్లు.	25	80—4—100—5—150.	డిటో	ఫ్రీహాండు అవుట్ లైను డ్రాయింగు హయ్యరు గ్రేడ్ టి. టి. సి. హయ్యర్ గ్రేడు స్కూలు ఫైనలు లేదా మెట్రిక్యులేషను లేదా 8 వ క్లాసు స్టాండర్డు పరీక్ష.
20.	కాప్పు (కుట్టు).	4	డిటో	డిటో	ఎనిమిదవ తరగతి, ఎనిమిదవ తరగతి స్టాండర్డు ఉత్తీర్ణులై ప్రభుత్వమువారిచ్చిన లోయరు గ్రేడు టి. టి. సి. పొందివుండ వలెను.
21.	కాప్పు టీచర్లు. (వడంగము)	3	డిటో	డిటో	—డిటో—
22.	డ్రాయింగు కమ్ కుట్టువని ఉపాధ్యాయులు.	3	డిటో	డిటో	టెక్నికలు హయ్యరు గ్రేడు కుట్టులో మరియు టి. టి. సి. లోయరు ఫ్రీ హాండు అవుట్‌లైను మోడల్ డ్రాయింగు హైయ్యర్ గ్రేడ్ మరియు టి. టి. సి. హైయ్యర్ గ్రేడు.
23.	వ్యాయామోపాధ్యాయులు. (హైయ్యర్)	2	డిటో	డిటో	ఆంధ్రప్రభుత్వముచే గుర్తింపబడిన వ్యాయామ కళాశాలలో హైయ్యర్ గ్రేడు ట్రయినింగు నందు ఉత్తీర్ణులై పుండవలయును.
24	వ్యాయామోపాధ్యాయులు. (లోయరు	2	డిటో	డిటో	డిటో లోయర్ గ్రేడు.
25	హైయ్యరు గ్రేడు ఉపాధ్యాయులు. మరియు ఉర్దూ.	50 4	65—2—96	డిటో	మూడవ ఫారము లేక 8 వ స్టాండర్డు ప్యాసై హయ్యర్ గ్రేడు ట్రయినింగు సర్టిఫికేటు లేక జూనియర్ బేసిక్ ట్రయినింగు సర్టిఫికేటు పొందియుండవలెను.
26.	సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు.	150	80—4—100—5—150.	డిటో	ఎస్. ఎస్. ఎల్. సి. లేదా దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులై సెకండరీ గ్రేడు ట్రయినింగ సర్టిఫికేటు పొంది యుండవలెను.

(సం) యం. సత్యవారాయుడు,
కార్యదర్శి, జిల్లాపరిషత్, కృష్ణా.

కడప ప్రాంతంలో వజ్రపు నిధులు

పరిశోధించాలని డాక్టర్ రామన్ సూచన

హైదరాబాద్, అక్టోబర్ 6: ఆంధ్రప్రదేశ్‌లోని కడప ప్రాంతంలో విరివిగా వజ్రాలు ఉండటం సంభవమనీ, అందుచే ఆ ప్రాంతంలో పరిశోధన జరపటం ఆవశ్యకమనీ, ప్రసిద్ధ శాస్త్రజ్ఞులు డాక్టర్ సి. వి. రామన్ నిన్న సాయంకాలం ఇక్కడి పేర్కొన్నారు.

వజ్రాలు లభ్యం కావటం అనేది నిశ్చయం కాకపోవచ్చు, సంభవం కావచ్చు అంటే అవి లభ్యం అవటానికి అవకాశం మాత్రమే ఉండవచ్చు. కాని అది ఎంతో ఉత్తేజం కలిగించే ఎంతో ఆనందదాయకమైన అవకాశం—దీన్ని శాస్త్రజ్ఞుని అర్థరహితమైన స్వప్నం అని తిసిపారవేయదగినది కాదు. "ఎంతో శ్రద్ధతో పరిశీలించవలిసినది" అని ఉస్మానియా యూనివర్శిటీ స్వర్ణోత్సవ స్మారకోపన్యాసం ఇస్తూ డాక్టర్ రామన్ ఉద్ఘాటించారు.

ఆఫ్రికాలో ఋజువయిన సత్యం భారత్ విషయంలోను ఋజువు కాగలదు. శాస్త్రజ్ఞులు భూగర్భ శాస్త్ర నిపుణులు ఈ ప్రాంతాన్ని పరిశోధించాలి. దానివలన ప్రపంచానికి మరొకసారి వజ్రపు గనులు బయల్పడవచ్చును అని ఆయన సూచించారు.

గతంలో కర్నూలు అనంతపురం జిల్లాల్లోనేకాక కృష్ణానది సముద్రం వైపు ప్రవహించుతూ కొండల నడుమ లోతయిన స్థానంనుంచి బయటపడి మరొక వర్షతానికి నది జీకొనే చోటు అయిన విజయవాడకు పైగా ఒకప్రదేశంలో వజ్రాలు లభ్యంఅయినవి అని ఆయన అన్నారు.

ఈ వజ్రాలు బహుశా కడప "ఫార్మేషన్" నుంచి నదీ ప్రవాహంద్వారా కొట్టుకొని పోబడినవి కావచ్చును అని డాక్టర్ రామన్ వివరించారు. వజ్రం నేడు మానవుని సేవికి అయింది రత్నాలలోకెల్లా మకుటాయమానం అయిన వజ్రం ఇప్పుడు సాంకేతిక శాస్త్ర సంబంధమైన మెకానిక్స్‌లో మకుటాయమైనది. పారిశ్రామిక సాంకేతిక శాస్త్రంలోకూడా అది విశిష్టతను సంపాదించుకున్నది. మరే ఇతర సాధనంద్వారా సాధ్యంకాని కొన్ని పనులకు వజ్రం మాత్రమే ఉపయోగపడగలదని ఏరి శోధనద్వారా తెలిసింది అని డాక్టర్ రామన్ వివరించారు.

మనీభవించిన ఎదార్థాలు అస్పుటిల్ అత్యద్భుతమైన వజ్రము శాస్త్రజ్ఞులగ తమకు ఎంతో ముచ్చట గొల్పుతుందని ఆయన అన్నారు.

కొన్ని రివర్సి జర్నల్స్‌నుకూడా ఆ సందర్భంలో డాక్టర్ రామన్ ఆవిష్కరించారు

జారింగ్ కృషి కొనసాగాలి

ఇజ్రేల్ అభ్యర్థన

న్యూయార్క్, అక్టోబర్ 6 : సమితి శాంతిదూత, స్వీడిష్ రాయబారి అయిన గున్నార్ జారింగ్ కృషి కొనసాగాలని ఇజ్రేలీ విదేశాంగమంత్రి శ్రీ అబ్బాఎబాన్ నిన్న ఇక్కడ అభ్యర్థించారు.

శ్రీ ఎబాన్ నిన్న ఇక్కడ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తో 90 నిముషాలసేపు చర్చలు జరిపారు.

గాంధీజీ ఆశయాల అనుసరణ

స్వతంత్రపార్టీ స్థాపన ఉద్దేశ్యం : లచ్చన్న వివరణ

కాకినాడ, అక్టోబర్ 6: కాంగ్రెసుపార్టీ గాంధీజీ ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరించటం ఆరంభించినందున, మహాత్ముని ఆశయాలను ఆచరణలో పెట్టుటకే స్వతంత్రపార్టీని ఏర్పాటు చేయవలసి వచ్చినది అని రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ గౌలు లచ్చన్న ఈ నెల 15 వ తేదీన ఇక్కడ తూర్పు గోదావరి జిల్లా స్వతంత్రపార్టీ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ పేర్కొన్నారు.

సభకు మాజీ శాసనసభ్యుడు న్యాయవాది శ్రీ ఎం.వి. శాస్త్రి అధ్యక్షత వహించారు.

జిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షులు, శాసనసభ్యులు శ్రీ పైడా వెంకటనారాయణ స్వాగతం చెప్పారు.

శ్రీ లచ్చన్న తమ ప్రసంగంలో, 1936 లక్నో కాంగ్రెసు మహాసభలో గాంధీజీ, ప్రజాస్వామ్యానికీ, సామ్యవాదానికీ పాటుపడ్డ కుదరదని ఉద్ఘాటించారనీ, కాని కాంగ్రెసు ప్రభుత్వం, ప్రజాస్వామిక సామ్యవాద వ్యవస్థ తన లక్ష్యంగా నిర్ణయించుకొనినదనీ, విశదీకరించారు. కాంగ్రెసు పార్టీ అనుచిత విధానాలను అదుపు చేసేందుకు, బలీయమైన ప్రజాస్వామ్య పక్షం నిర్వహించడం చాలా అవసరమని రాజాజీ అభిప్రాయపడుతున్నారని అంటూ, ఏ పార్టీకి సంబంధం లేకుండా మూరంగా ఉండటం మంచిదికాదనీ, మంచిదని భావించిన పార్టీలో చేరి ఆ పార్టీకి బాగా బలం చేకూర్చాలనీ శ్రీ లచ్చన్న సూచించారు.

స్వల్ప కాలంలోనే స్వతంత్రపార్టీ దేశంలో రెండవ స్థానం ఆక్రమించుకొనటం ప్రపంచంలో ఇంతవరకూ ఎక్కడాకూడా జరుగలేదు, అని ఆయన ప్రకటించారు. ప్రతి తాలూకాలోను సర్వసేవలా పార్టీకై పాటుపడే కార్యకర్త ఒకరు ఉండాలన్నారు.

ప్రజాస్వామ్యం నిర్మిల్లుటకు, బలీయమైన ప్రజాస్వామిక ప్రతిపక్షం ఉండాలనీ, వివిధ పార్టీల మధ్య సహజ భావం నెర్పుడటం కూడా అవసరమనీ సభాధ్యక్షులు మాట్లాడుతూ పేర్కొన్నారు.

—:o:—

శ్రీ పిడతల రంగారెడ్డి

కాకినాడలో పౌరసన్మానం

కాకినాడ, అక్టోబరు 6 : కాకినాడ పురపాలక సంఘంవారు ఈనెల ఒకటవ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి ఇక్కడకు విచ్చేసిన సందర్భంగా ఆ సాయంకాలం పౌర సన్మానం చేశారు.

మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పుట్టా వెంకట రమణమూర్తి సన్మానపత్రం చదివి సమర్పించారు. కాంగ్రెసు నాయకునిగా, ప్రణాళికా మంత్రిగా, ప్రత్యేక కాంగ్రెసు అధ్యక్షునిగా శ్రీ రంగారెడ్డి చేసిన సేవలను పత్రంలో ప్రస్తావించారు.

కాకినాడను ప్రధాన రైలు మార్గంలో చేర్చటం, పిఠాపురం పేట రైల్వే లైను క్రాసింగ్‌వద్ద కోవర్ బ్రిడ్జి నిర్మాణం, కాకినాడ రేవు అభివృద్ధి, సమగ్ర మంచినీటి పథకం, సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు తదితర అవసరాలు నెరవేరటంలో సహాయ పడవలసిందిగా సన్మాన పత్రంలో శ్రీ రంగారెడ్డిని అభ్యర్థించారు.

ఈ కోర్కెలన్నీ సమంజసంగా వున్నవనీ, విశాల మద్రాస్ రాష్ట్రంలో ఇంత లేవులు ఏవీ అభివృద్ధి కాలేదనీ, అవి కూడా అభివృద్ధి కావటం అవశ్యకమనీ శ్రీ రంగారెడ్డి తమ సమాధానంలో పేర్కొన్నారు. తగిన అధికారులకు ఈ విషయాలను గురించి సిఫారసు చేయుటకు ఆయన హామీ ఇచ్చారు. గత వారంలో వర్షాలు పడి రాష్ట్ర ప్రభుత్వానికి కొంత ఆందోళన తీరిందనీ, ఈ వర్షాల ఫలితంగా అనావృష్టి పరిస్థితుల నివారణకు ప్రభుత్వం ఖర్చు చేయదలచిన మొత్తం అంతకూ ఖర్చు చేయకపోవచ్చుగనుక, మిగులు నిధులు పైన పేర్కొన్న కోర్కెలు నెరవేర్చుటకు వినియోగించబడగల వనీ శ్రీ రెడ్డి ఆశాభావం వెలిబుచ్చారు.

పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పి. రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

అనంతరం ప్రముఖ వ్యాపారస్థులు శ్రీ కొండ కృష్ణంరాజు, శ్రీ రంగారెడ్డి గౌరవార్థం అల్పాహారి విందు చేశారు. శ్రీ మార్కండేయరాజు అతిథులకు స్వాగతం పలికారు. శ్రీ కొండ గాంధీరాజు, శ్రీ రంగారెడ్డికి శ్రీ వెంకటేశ్వరస్వామి పెద్ద సైజు ఫొటో ఒకటి బహూకరించారు.

—:o:—

శ్రీ చిగురుపాటి నాగేశ్వరరావు

ఒంటూరు, సెప్టెంబరు 6: స్థానిక వైద్యులు డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు గారిని హండ్రెడ్ పర్సెంటు ఆటోమాటిక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది.



ప్రసిద్ధ చిత్రకారులు శ్రీ తాళ్ళపల్లి జయదేవ్ గీసిన పెన్సిలింగ్ 28 అందర్నీ కట్టిపడేస్తోంది

ప్రకటన

కృష్ణాజిల్లా చెడుగుడు పోటీ పందెములు పెనమకూరులో అక్టోబరు 18 నుండి 21 వరకు జరుగును. ఈపోటీలలో వరుసగా మూడు సంవత్సరములు గెలుపొందినవారికి ఒక రోలింగు కప్పును విన్నర్స్, రన్నర్స్‌నకు బహుమతులు కలవు. అప్లికేషన్లు 13వ తారీఖు లోపల చేరవలయును. టీము ఫీజు: 5—00, ప్రైటన్సు ఫీజు: 10—00

ప్రసిడెంటు,
టి. రామారావు,
పెనమకూరు, (పయా) ఉయ్యూరు,
విజయవాడ తాలూకా.

ఇండస్టలములు అమ్మకము

బంజారా హిల్స్, నం. 1 సిమెంటు రోడ్‌వెంట సాల్‌వార్ కంపెనీవక్క MCH చే లే అవుట్ అమోదింపబడి 300 నుండి 500 చ॥ గజాలు వరకు విస్తీర్ణంప్లాట్లు అమ్మబడును. Ch లక్ష్మారెడ్డి C/o సాల్‌వార్ ఫుడ్ (ప్రొడక్ట్సు) కంపెనీ, పంజగుట్ట, హైదరాబాద్, ఫోన్: 34302 ఉ॥ 9 నుండి సా॥ 6 గంటల మధ్య.

రిజిస్ట్రేషన్

ఆయుర్వేద, యునాని & హోమియోపతిక్ మెడికల్ ప్రాక్టిషనర్లు, తమ రిజిస్ట్రేషన్, ఎన్‌లిస్ట్‌మెంట్ & ఇతర సమస్యలకు రు. 1 పోస్టల్ స్టాంపులతో మాకు వ్రాయండి. Dr. K. Sathyanarayana Swamy, Gowliguda Chaman, Hyderabad-12.

వధువు కావలయును

ఆంధ్ర ముస్లిం సమారు 39 ఏండ్లు. సెంట్రల్ గవర్నమెంటులో మాసరం టెండెంటుగ రు. 800 జీతములో వున్న యువకునకు తగిన వధువు కావలెను. మొదటి భార్య కాలగతి చెంది ఏడాది అయినది. ధనిక కుటుంబీకులలో 32 ఏండ్లకుమించని వయసుగల విధవైన, విడాకులు పొందిన లేక కుమారిగ వున్నను సమ్మతించబడును. సంపబడు ఉత్తరప్రత్యుత్తరాలు రహస్యంగ ఉంచబడును. పూర్తి వివరాలతో వెంటనే వ్రాయ కోరుతున్నాము. S. A. Azeez, No.25 Nair varadapillai street Rayapettah, Madras-14.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్సు (ప్రాజెక్టు) డిపార్టుమెంటు

టెండరు నోటీసు 1/68 -69 ప్రకారం ఈ క్రింది పనులకు పిలువబడిన టెండర్లు దిగువ తెలియపరచిన విధముగా వాయిదా వేయబడినవి.

1. నాగార్జునసాగరు కుడికాలువ - మైలు 62/6 + 056 నుండి 63/2 + 588 వరకు లైనింగు.
2. నాగార్జునసాగరు కుడికాలువ - మైలు 63/2 + 588 నుండి 64/0 వరకు లైనింగు.
3. నాగార్జునసాగరు కుడికాలువ - మైలు 59 -4 -184 వద్ద ఎల్ క్లాసు బ్రిడ్జి కట్టుటకు.

టెండరు తీసుకొను తుది రోజు — 30 - 10 - 68వ సా 4 - 00గం.వరకు.

టెండరు ఫారములను దరఖాస్తు తీసుకొను తుది రోజు : — 10 —10 —68.

టెండరు ఫారములను 19 —10 —68 తేదీ దువరి ఆఫీసు పనివేళల దినములలో పొందవచ్చును. టెండర్లు తీసుకొను రోజున టెండరు ఫారములు పస్లైచేయబడవు.

(సం.) పి. వి. రావు
సూపరింటెండింగ్ ఇంజనీర్
నాగార్జునసాగర్ కెనాల్సు.
26.9.68, గుంటూరు —4

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు

టెండరు నోటీసు

"ఎంప్రెస్ పావలియొక్క దక్షిణ ఒడ్డువద్ద ఫ్లాట్ ఫారము 'T' హెడ్ నిర్మించు పనికి" అనుభవముగల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారిచే 23—10—68 తేది మ. 3 గంటలవరకు అందుకొనబడి, అదే రోజు మ. 3—05 గంటలకు టెండరు కమిటివారిచే హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు ఆఫీసు పని వేళయు ఏ దినమునందైనను టెండరు పెట్టు ఒకటికి 10 (పది రూపాయలు మాత్రం) వంతున సైనాన్సియల్ అడ్వైజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టం పోర్టు ట్రస్ట్ వారికి లోబాంగా చెల్లించి పొందిన రశీదుమీద దరఖాస్తు తోపాటు జతపరచి పంపి, చీఫ్ ఇంజనీరు, విశాఖపట్టం పోర్టు ట్రస్ట్ వారినుండి పొందవచ్చును.

టెండరుదారు సమర్పించిన మూడు నెలల జీతం ఇచ్చునంత మొత్తానికి 60,000 నిలువకు తక్కువ కాకుండ చేసినట్లు తగిన ఆధారపు దరఖాస్తుతోపాటు జతపర్చి పంపవలెను. అట్లు జతపర్చి పంపినచో టెండరు ఫారములు జారీ చేయబడవు.

టెండరు ఫారములు వగైరా పోస్టుద్వారా పంపవలసినవారు (పోస్టు పాకింగ్ ఖర్చులతోసహా) మీ రూపాయలకే చీఫ్ అకౌంట్సు ఆఫీసర్ విశాఖపట్టం పోర్టు ట్రస్టు నుండి పొందవచ్చును. ఎస్టిమేటు మొత్తం రు. 57,000

ఎస్. సుబ్బారావు,
చీఫ్ ఇంజనీరు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సెప్టెంబరు 23 న రిపబ్లిక్ డేనిరో వెళ్లినప్పుడు విమానాశ్రయంలో భారతీయులు ఆమెకు స్వాగతమిచ్చారు.

డార్జిలింగ్‌వద్ద కొండచరియలు

కూలి 150మంది దుర్మరణం

ఒక్క కాలింపాంగ్‌లోనే 100మందిమృతి

డార్జిలింగ్, అక్టోబరు 6— గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా కాలింపాంగ్‌లోను, డార్జిలింగ్ సరిహద్దు ప్రాంతాలలోను కొండ పెళ్ళలు విరిగిపడి కనీసం 150 మంది దుర్మరణం పాలయ్యారు.

వీరిలో ఎందరుమంది కాలింపాంగ్‌లోనే మరణించారు.

బ్రిటిష్ జాతీయురాలయిన బవుడ్డ సన్యాసిని సోదరి వజీరా కూడా మృతులలో వున్నారు.

డార్జిలింగ్, కాలింపాంగ్, సిలిగురి పట్టణాలకు రోడ్డు, రైలు మార్గాలద్వారా రాకపోకలకు అంతరాయం యింకా అలాగే వున్నది.

డార్జిలింగ్ జిల్లాలోని సాదర్ సబ్‌డివిజన్‌లో 125 కు పైగా, యిండ్లు కూలిపోయాయి.డార్జిలింగ్ పట్టణంలో నీటిసప్లయి విద్యుత్ సప్లయి పూర్తిగా బంద్ అయింది.

డార్జిలింగ్ పెయిల్‌కు చెందిన ఇంజను, సామాన్లబోగీ మినహా మిగిలిన బోగీలన్నీ మొన్న రాత్రి సోనాడా సమీపంలో వరదనీటిలో కొట్టుకొనిపోయాయి. ప్రయాణీకులను ముందుగా సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.

కుయెన్సాంగ్ సబ్‌డివిజన్‌కు బయటి ప్రపంచానికి సంబంధాలు పూర్తిగా తెగిపోయినందువల్ల అక్కడి పరిస్థితి గురించి ఏమీ తెలియరాలేదు. తీస్తానదికి ఉధృతంగా వరదలు రావడంతో తీస్తాజజార్ ప్రాంతానికి ప్రమాదం ఏర్పడింది.

తీస్తావంతెనకు అపాయస్థానం వాటిల్లినట్లు వార్తలు వచ్చాయి.

రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీర నిన్న వరదకు గురియయిన కొన్ని ప్రాంతాలను సందర్శించి వెంటనే సహాయచర్యలు ప్రారంభించడానికి అక్కడక్కడికి అయిదువేల రూపాయలను మంజూరు చేశారు. కొండప్రాంతాలలో సైనికులు స్వచ్ఛంద సేవాదళాలు సహాయచర్యలు ప్రారంభించాయి. కొండప్రాంతాలలో విహారయాత్రకు వెళ్ళిన యాత్రికులు అందరూ సురక్షితంగా వున్నట్లు, వార్తలు అందాయి.

—:o:—

రంగాకు అబుల్లా ఆహ్వానం

భువనేశ్వర్,అక్టోబర్ 6 : స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగాకు, శ్రీ మసానికి షేక్‌అబ్దుల్లా నెల్రిగాలు ఆహ్వానాలు పంపారు.

స్వతంత్రనగర్‌లో నెల్రిగాములు పాలికి బట్వాదా చేశారు.

శ్రీనగర్‌లో జరిగే రాష్ట్రప్రజల సదస్సుకు శ్రీ రంగాను అహ్వానించినట్లు తెలుస్తున్నది.

అలాంటి సదస్సు ప్రయోజనం ఏమీ సాధించలేదని రంగా అభిప్రాయపడుతున్నట్లు స్వతంత్రపార్టీవర్గాలవారు పేర్కొంటున్నారు.

—:o:—

గుంటూరు స్త్రీల పాలిటెక్నిక్

గుంటూరులోని ప్రభుత్వ స్త్రీల పాలిటెక్నికు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 1968 అక్టోబర్ నెలలో ఆదివారం తరగతుల ప్రారంభోత్సవం చేస్తారు. విద్యామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు అధ్యక్షత వహిస్తారు.

సభలు లేని సభాపతులు

త్రివేంద్రం, అక్టోబరు 6 : ఇక్కడ జరుగుతున్న శాసనసభాపతుల మహాసభలో పాల్గొంటున్న 50 మంది సభాపతులలో ఎనిమిదిమందికి సభలు లేవు!

సభలులేని ఈ సభాధ్యక్షులు ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్,పశ్చిమ బెంగాల్‌కు చెందినవారు. ఈ నాలుగు రాష్ట్రాలలోను రాష్ట్రపతిపాలన అమలులో వుంది. పశ్చిమబెంగాల్‌కు సభాపతి లేరు.

ప్రస్తుతం రాష్ట్రపతిపాలనలపులోవున్న పాండిచ్చేరి తరపున సభకు ఎవరూ హాజరుకాలేదు. (యు.ఎన్.ఐ.)

గన్నవరంలో మంచినీటి పథకం

కాకాని ప్రారంభోత్సవం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గన్నవరం, అక్టోబరు 6 : అనేక సంవత్సరాలుగా మంచినీటికి ఎన్నో బాధలుపడుతున్న గన్నవరం ప్రజలకు గాంధిశతజయంతి సందర్భంలో పుష్కలంగా నీరు లభించే పథకానికి నిన్న యిక్కడ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీకాకానివెంకటరత్నం ప్రారంభోత్సవంచేశారు.

ఇన్నాళ్ళుగా గ్రామానికి 7 ఫర్లాంగుల దూరంలోవున్న కోనాయిచెరువునుండి నీరు సరఫరా అయేది. నీరుచాలక ప్రజలు యిబ్బంది పడటంవల్ల 2 సంవత్సరాలక్రింద పాత్కులో ఒక బావిత్రవ్వి ఆ బావినుండి నీరు సరఫరాచేసి 25 కొళాయిలు మాత్రమే ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచి శ్రీ జాస్తి వెంకటేశ్వరరావు సాహసంచేసి 26 అడుగులు బోరింగు తీయించారు. 20 రోజులక్రిందట బ్రహ్మాండమైన జలపడటంవల్ల యిప్పుడు మరో 80 కుళాయిలు వేయటానికి అవకాశం ఏర్పడింది. ఇంకా పేదప్రాంతాలకు నీరు సరఫరా చేయటానికి మరో 100 కొళాయిలు అవసరమవుతున్నాయి. పంపులు వేయటానికి గొట్టాలు మొదలగు పరికరాలు సమకూరినట్లయితే నీరు లభించటానికి యిబ్బంది ఏమీ లేదని యీ సందర్భంలో స్పష్టం చేయబడింది.

ప్రస్తుత పథకానికి 1 లక్ష రూపాయలు ఖర్చు అని అంచనా. అందులో జిల్లాపరిషత్ వారు 40 వేలు, పంచాయతీబోర్డు, ప్రజలు కలిసి 60 వేలు భరిస్తున్నారు.

సర్పంచి శ్రీ వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు. మాజీ శాసన సభ్యులు శ్రీ పేట బాపయ్య పతాకావిష్కరణ చేశారు.

తరువాత శ్రీ కాకాని ఏరవనేనిగూడెంలో 36 లైట్ల విద్యుద్దీప సరఫరా పథకానికి ప్రారంభోత్సవం చేశారు.

అంతకుముందు కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు గన్నవరం విద్యుద్దీప విస్తరణ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు. దీనికి 56 వేల రూపాయలు ఖర్చు. ఈ ప్రారంభోత్సవ సభకు శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షత వహించి యీ శతజయంతి సంవత్సరంలో ప్రతిరోజు గాంధిజీ కార్యక్రమానికి సంబంధమైన కార్యక్రమం నిర్వహిస్తూ వుండాలి అని ఉద్బోధించారు. శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య ప్రసంగించారు. డా. రావుకు, శ్రీ కాకానికి సన్మానపత్రాలు సమర్పించబడ్డాయి.

— — — o —

శ్రీమతి గాంధి పర్యటన రద్దువల్ల పెరూలో అసంతృప్తి

లిమా, అక్టోబరు 6.— భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పెరూ పర్యటన కార్యక్రమం రద్దు కావడంవల్ల పెరూ ప్రజలు ఎంతో అసంతృప్తి ప్రకటించారని పి. టి. ఐ. విలేకరి సి. రాఘవన్ వ్రాస్తున్నారు.

శ్రీమతి గాంధి పెరూ పర్యటన కార్యక్రమం గురించి కొన్నివారాలుగా ఇక్కడ విశేష ప్రచారం జరుగుతూ వచ్చింది. కాని ఆకస్మికంగా సైనిక తిరుగుబాటు సంభవించిన ఫలితంగా శ్రీమతి గాంధి పర్యటన కార్యక్రమం రద్దు చేయబడింది. శ్రీమతి గాంధీ శాంటియాగో (చిలి)లోనే వుండిపోయారు. ఈమె త్వరలో బ్రెజిల్ వాగోటా (వెనిజులా)కు వెడతారు.

—:o:—

నాగపూర్ లో లాఠీఛార్జీ

నాగపూర్, అక్టోబర్ 6: విద్యార్థుల విద్య కృషి విద్యాపీఠం సంఘర్షణ సమితి కార్యకర్తలు నిన్న సాయంకాలం పూలేగాంవ్ వద్ద బస్సులుండగా పోలీసులు వారిపై లాఠీలను ప్రయోగించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని విదర్భ ప్రాంతంలో బాంబాయి రాష్ట్రప్రభుత్వం నిర్మాయానికి తమ నిరసన తెలుపడంకోసం ప్రదర్శకులు ముఖ్యమంత్రి నివాసం వేపు వెళ్లడానికి పోలీసు సంయోగాన్ని వేధించ ప్రయత్నించినప్పుడు పోలీసులు పై విధంగా దిగారు.

బెల్జాం ప్రయోగశాలకు పూలేగాంవ్ దార్లలో కొందరికి రక్తం గ్రుడ్డలే దెబ్బలు తగిలాయని సమితి ప్రతినిధి చెప్పారు. పూలేగాంవుదారులు తమపిల్ల రాళ్ళు విసరడం వల్ల కొందరు పోలీసులు గాయపడ్డారని పోలీసువర్గాలవారు అన్నారు.

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ వసంత్ రావ్ నాయక్ బొంబాయినుంచి వచ్చినప్పుడు నల్లజెండాల ప్రదర్శనలు జరిగినట్లు తెలుస్తున్నది.

ప్రాథమిక విద్యకు హెచ్చుప్రాధాన్యం

నాల్గవ ప్రణాళిక విషయమై విద్యా సలహాసంఘం సిఫారసులు

6_11 సంవత్సరాల వయస్సుగలవారికి ఖిళ జనీనమైన ప్రాథమిక విద్యను అందజేయడం చతుర్థ ప్రణాళికలో విద్యకు సంబంధించిన జాతీయ విధానంగా ఉండాలి

1975 నాటికి వయోజనులకు విద్యా ప్రదానం చేయాలి.

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 : విద్యకు సంబంధించిన సలహా సంఘంవారు ఈ సిఫారసులు చేశారు. ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ డాక్టర్ బి.డి. నాగ చౌధురి అధ్యక్షతను సై సంఘం నిన్న సమావేశమైంది. ఈ జాతీయ అర్థ్యాల సాధనకు సినిమా, రేడియోలవంటివాటిని పూర్తి సాధనలుగా వినియోగించాలనికూడా సై సంఘం సిఫారసు చేసింది. జాతి నైతిక స్థాయిని పెంపొందించాలి. వయోజనుల నిరక్షరాస్యత నిర్మూలనలో విశ్వవిద్యాలయాలు సముఖపాత్ర వహించాలి.

కొన్ని స్థాయిలలో విద్యా ప్రమాణాలు పడిపోవడంవల్ల ఆందోళన వెలిబుచ్చారు. చెప్పుకోదగ్గ విద్యా సౌకర్యాలు సమకూర్చడానికి ముందుగా విద్యా ప్రమాణాల పెంపుదలకు తగిన చర్య తీసుకోవాలని సంఘం వారు సూచించారు.

ఉపాధ్యాయుల వేతనపు స్కేళ్ళు, జీతం పెంపుదల సదుపాయాల మెరుగుదలకు సత్వర చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. జాతీయ సంస్థలు ఉపాధ్యాయులు సన్నిహిత సంబంధం కలిగి ఉండవలసిన ఆవశ్యకతను విశదపరిచారు.

విద్యా కార్యక్రమాలు అమలు విషయం సమాజానికి సన్నిహిత సంబంధం ఉండాలి.

అభివృద్ధికి సంబంధించిన వివిధ రంగాలలో సాంకేతిక పరిజ్ఞానం కలిగినవారు ఎందరు కావాలన్నది తెలుసుకోవాలన్నారు. సాంకేతిక విద్య వయోపేటు ప్రభుత్వరంగాలకు లాభసాటిగా ఉంది. ఆప్రెంటిస్ షిప్ మొదలయిన కార్యక్రమాల కోసం లాభాలలో కొంత వినియోగించాలన్నారు. సమావేశానికి కేంద్రమంత్రి త్రిగుణసేన్, అధికార, అనధికార ప్రముఖులుకూడా హాజరైనారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ.7_00 మ. 1_50, రా. 7_00ఆంగ్లంలో వార్తలు: ఉ 6_40. 8 00 మ. 1.30, రా. 6.00రా. 8_00

సంగీతానికి ఆకాశవాణి సేవ

చవాన్ ప్రశంస

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 : ఆకాశవాణి సంగీత సమ్మేళనానికి దేశీయాంగమంత్రి శ్రీ వై.బి. చవాన్ నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. బిస్మిల్లాఖాన్ షెహనాయ్ స్వరాలు వినిపించారు. రేడియోవారు చేస్తున్న సేవను శ్రీ చవాన్ ప్రశంసించారు.

సర్వాంగీల విద్వాంసులలో ఆకాశవాణివారు ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, పాట్నా, మద్రాస్, విజయవాడ, హైదరాబాద్ మొదలయినచోట్ల 20 సంగీత సమ్మేళనాలు జరుపుతారు.

స్వతంత్రపార్టీ నియమావళి

జాతీయ సదస్సు ఆమోదం

భువనేశ్వర్, అక్టోబర్ 6: పార్టీ నియమావళికి సంబంధించిన ఒక్క సవరణను మినహా సర్వసభ్య మండలి సిఫారసు చేసిన విధంగా మిగతా అన్నింటిని స్వతంత్రపార్టీ జాతీయ సదస్సువారు నిన్న ఇక్కడ ఆమోదించారు.

ఆ సవరణ కొద్ది లేదాలో తీసివేయబడింది. పరుగునా రెండు సర్వసభ్యాలుంటే ఎక్కువగా జాతీయ స్థాయిలో పార్టీ కార్యవర్గం సభ్యులలో ఉండాలని ఆ సవరణ సూచిస్తున్నది. పార్టీ నియమావళికి సవరణ చేసే అధికారాన్ని తీసివేయవలసిందిగా శ్రీ మసాని ప్రతిపాదించిన తీర్మానంకూడా 311—207 వోట్లతో తోసివుచ్చారని ప్రధాన కార్యదర్శి శ్రీ దండేకర్ పత్రికా విలేకరులకు చెప్పారు.

పెద్దయోగ కులాల రెగరకు చెందిన వారు క్రియాశీలక సభ్యుడుగా ఉంటే అతని సభ్యత్వ ప్రవేశ రుసుము తగ్గించాలనికూడా కోరడం జరిగింది.

—:o:—

పూనావద్ద విమానప్రమాదం: ఒకరి మృతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 : పూనా సమీపంలో నిన్న జరిగిన ఒక విమాన ప్రమాదంలో పైలట్ ఆఫీసర్ శ్రీ ఎన్.సి. సూదాన్ మరణించినట్లు ఇక్కడ ప్రకటించారు.

— — —:o:— —

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, అక్టోబర్ 6 : కృష్ణానది నీటిమట్టం బరాజివద్ద నిన్న 12.20 అడుగులు వున్నది. షట్టర్లు మూయబడివున్నాయి.

1968_69 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టుకార్డుమీద యే వస్తువు పేరునైనా వ్రాసి, మీ అడ్రసు, తెలుపతగిన పేరు మీకు రాబోవు పన్నెండునెలలలోజరుగు ముఖ్య సంఘటనలు అనగా వ్యాపారంలో లాభనష్టాలు, సర్వీసులో ప్రమోషన్‌అండ్ ట్రాన్స్ఫర్, పిల్లల జననం, వివాహం సుఖ సంతోషాలు మరియు చెడు సక్షత్రాలకు శాంతి చేసుకొను విధానములు రు. 1.25 లతో పంపెదము. పోస్టేజిఖర్చునంబకదపాదూచినట్లయితే చెందగలరు.

PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (A.P.M)
P. B. 86, JULLUNDUR CITY

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327_TEL

రాజకీయికి
షర్టులు
జనసమ్మతమైన
ధరలకు

ఏస్ రూ. 9.98 నూలు
చాయిస్ రూ. 13.98 సున్నితమైనమూలు
కాట్రోల్ రూ. 32.98 టెర్రికాట్స్
ప్రైమా రూ. 44.98 ఎర్లిన 'వివాలిన్'

పైన సూచింపబడిన ధరలు అర్హతేతులకు, అమ్మకపు పన్నుతోచేరి. అదనపు ధరకు పూర్తిచేతులవి లభిస్తాయి.

వినార్ సైడెన్ స్టికర్
ఒకేష్టతకు నాగరికతకు మార్గదర్శకులు



వినార్ లిమిటెడ్, కలకత్తా 16. V 4404-H

కోసినదికి వరదలు

ప్రాణనష్టం చాలా

జరిగినట్లు వార్త

పాట్నా, అక్టోబరు 6 : కోసినదికి ఎగువ ప్రాంతంలో కనీవినీ ఎరుగనివిధంగా వరదలు వచ్చి, 300గ్రామాలు జలమయం కావడంతో చాలా ప్రాణనష్టం జరిగి వుంటుందని భయపడుతున్నారు.

మృతుల సంఖ్య చాలా ఎక్కువగా వుంటుందని, వరదప్రాంతాలను పర్యటించి వచ్చిన కేంద్ర రక్షణ ఉత్పత్తిశాఖ సహాయమంత్రి శ్రీ ఎస్. ఎస్. మిశ్రా అన్నారు.

కోసిబరాజుకు ప్రమాదం వాటిల్లకుండా చూడడానికి బరాజుచుట్టూ 56 తలుపులను సైకి ఎత్తివేశారు.

స్వతంత్ర పార్టీలో నెలకొన్న అవ్యవస్థ

జాతీయ మహాసభలో దండేకర్ విచారం

భువనేశ్వర్, అక్టోబర్ 6 : స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. దండేకర్ నిన్న 'పార్టీ స్వాస్థ్యం పట్ల ఆందోళన' ప్రకటించారు. పార్టీ గత జాతీయ మహాసభ అనంతరం, ముఖ్యంగా సార్వత్రిక ఎన్నికల అనంతరం 'పార్టీకి ఏమయిందో గర్వ రాలుగా కాని' చెప్పుకు పదియాలు జరిగినవని ఆయన పేర్కొన్నారు.

నిన్న శుక్రవారం ప్రారంభమైన పార్టీ అఖిల భారతీయ మహాసభలో ఆయన విడిచిన ప్రసంగిస్తూ, సార్వత్రిక ఎన్నికల ఉద్యమం చాలా కంగా అందోళన జరిగినప్పుడు పార్టీ శాఖలు క్రియాశీలమైన పాత్రను నిర్వహించలేదని ఆయన పేర్కొన్నారు.

పార్టీ గత జాతీయ మహాసభ అనంతరం, ఎన్నికల ఉద్యమం చాలా కంగా అందోళన జరిగినప్పుడు పార్టీ శాఖలు క్రియాశీలమైన పాత్రను నిర్వహించలేదని ఆయన పేర్కొన్నారు.

పార్టీ గత జాతీయ మహాసభ అనంతరం, పార్టీ నిర్మాణం, పార్లమెంటరీ వ్యవహారాలు శ్రీ మసాని, రాజీనామా 'అని ముఖ్యమయిన, సమస్యలు చర్చించడమే ఆయన పరిణామ' అని శ్రీ దండేకర్ చెప్పారు.

పార్టీ సిద్ధాంతాన్ని అనుసరించడాన్ని కీలకమయిన దేనని చెబుతూ, సమకాలీన ఆసక్తి సభలోని కొందరు పార్టీ సభ్యులు ఆలోచన జరిగిన దేనని సమస్యలు తీవ్రంగా చేస్తున్నారని ప్రస్తావించారు. పార్టీ అధ్యక్షులు శ్రీ మసాని తమ రాజీనామా ద్వారా ఎంతో మేలు చేశారని ఆయన పేర్కొన్నారు.

గత సార్వత్రిక ఎన్నికల అనంతరం అవకాశ రాజకీయాలు కనిపించగా బహిర్గతమైనవి అని, రాజకీయాలు, ఎంపీలు పెత్తనం, రాజకీయ పక్షాల పట్ల ప్రజల ఆశ తగ్గి పోతున్నదని, అందువల్ల తన ఆశయాలను కార్యరూపంలోకి తీసుకువచ్చి పార్టీ కార్యక్రమాలు అంతరాయం కలిగింది కూడా.

పార్టీ సభ్యులు ఎన్నికల ఉద్యమం చాలా కంగా ఉత్సాహంగా పాల్గొనడం లేదా అనిపించిందని, పార్టీ ఇప్పటికే సంఘటితంగా లేకపోవడం విచారం కలిగిస్తున్నదని చెబుతూ, ఈ సందర్భంగా అయిన ఆస్థానం, బిహార్, పశ్చిమ బెంగాల్‌లను ఉదహరించారు.

గుజరాత్‌లోని రాజ్యాధికారం జరిగిన త్రైపాక్షిక మిశ్రమ పార్టీ ఐక్యతకు పోటీ సాయిన ఫలితంగా, పార్టీ జాతీయ కార్యనిర్వాహక సంస్థలో, పార్లమెంటరీ బోర్డులో శ్రీ మసాని రాజీనామా 'అని ముఖ్యమయిన, సమస్యలు చర్చించడమే అయిన పరిణామ' అని శ్రీ దండేకర్ చెప్పారు.

పార్టీ సిద్ధాంతాన్ని అనుసరించడాన్ని కీలకమయిన దేనని చెబుతూ, సమకాలీన ఆసక్తి సభలోని కొందరు పార్టీ సభ్యులు ఆలోచన జరిగిన దేనని సమస్యలు తీవ్రంగా చేస్తున్నారని ప్రస్తావించారు. పార్టీ అధ్యక్షులు శ్రీ మసాని తమ రాజీనామా ద్వారా ఎంతో మేలు చేశారని ఆయన పేర్కొన్నారు.

గత సార్వత్రిక ఎన్నికల అనంతరం అవకాశ రాజకీయాలు కనిపించగా బహిర్గతమైనవి అని, రాజకీయాలు, ఎంపీలు పెత్తనం, రాజకీయ పక్షాల పట్ల ప్రజల ఆశ తగ్గి పోతున్నదని, అందువల్ల తన ఆశయాలను కార్యరూపంలోకి తీసుకువచ్చి పార్టీ కార్యక్రమాలు అంతరాయం కలిగింది కూడా.

కొన్నిచోట్ల సంస్థాగత, వ్యక్తుల విషయంలో విభేదాలు నెలకొనగా సంస్థాగత పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్ళడం అత్యవసరమని ఆయన నివేదించారు.

నేడు సంగీత సమ్మేళనం

సంగీత సమ్మేళనం సంగీత సమ్మేళనం

సంగీత సమ్మేళనం

సంగీత సమ్మేళనం

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు 5 50 (1) కోక్కోకశాస్త్రం (2) సుఖగాత్ (3) చుంబన పద్ధతులు (4 84 ఆసనములు (5) రహస్య ఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ ఉచితం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS.
(WAT-7) Beat No. 13, Aligarh.

నెలకు రు 600 సంపాదించండి

'ఎన్‌కార్ట్' 3 బ్యాండ్ ఆల్ పర్పస్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్. కమీషన్ రేటు 30% పొందు పరచబడింది. ఏజంట్లు కావలెను. వివరములకు కాంటాక్ట్ (ట్రాన్సిస్టర్)కు వ్రాయండి. చితంగా కాటలాగు.

JAPCO (A.P.T. 27)
P. O. Box 1382 Delhi-6.

హోమియోపతి

ఇంగ్లీషులోనుతెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్ ట్యూషన్ ఇవ్వగలము. వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషను సంపాదించ సందేహములగుట కును ఇదిమిక్కిలి ఉపయోగమైనది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్ కొరకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ
6, స్ట్రింగర్సుపేట, మద్రాసు—1.

దినఫలం

నూతన వ్యవహారాలకు : అక్టోబరు 7 సోమవారం—మంచిది. 8 మంగళవారం—మంచిది. మధ్యాహ్నం గం. 2—52 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

ప్రయాణాలకు: అక్టోబరు 7సోమవారం—తిథి మంచిది. నక్షత్రం మంచిది. (మధ్యాహ్నం గం. 12—48 వరకు సాతంగయోగం మంచిది. తరువాత రాక్షసయోగం మంచిది కాదు.) 8 మంగళవారం—తిథి మంచిది. మధ్యాహ్నం గం. 2—52 వరకు నక్షత్రం మంచిది. (అమృతయోగం మంచిది). తరువాత మంచిదికాదు. (ముసలయోగం మంచిది కాదు.)

జన్మదినఫలం : అక్టోబరు 7— ఈ మాసం లోపలి శుభశుభ మిశ్రమంగా ఉంటుంది. భాగస్వాములతోకంటే సొంతగా చేసే వ్యాపారాల్లో మీ కుటుంబ యేర్పడతాయి. వృత్తిరీత్యాచేసే ప్రయాణాలు శ్రమదాయకమైనప్పటికీ లాభిస్తాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. సాహసములోకూడిన వ్యవహారాల్లో సంపన్నత్వం అంతంతే నష్టం వస్తుంది. ఉద్యోగంలో మార్పులు చేయడానికి లుబి సమయంకాదు. అప్పుడప్పుడు స్వల్ప అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కావచ్చును.

7_10_1968 సోమవారం

శకం. నెం. 1890 ఆశ్వయుజ మాసం 15

మేషం

ఈ దినం మీ కార్యక్రమాలు ఉదయం కంటే సాయంత్రం బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులను కలుసుకొంటారు. భరణీనక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

వృషభం

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు ఉదయం పూర్తిచేయడం మంచిది. వ్యాపారంలో ప్రయోజనంలేని శ్రమకు గురికాగలరు. అధికవ్యయం జరుగుతుంది. కృత్తికానక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది. మృగశిరానక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు. మిత్రులకు సహాయం చేస్తారు. ఆశ్లేషానక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం బాగా ఉండదు.

సింహం

కొన్ని వ్యవహారాలు సులువుగా నెరవేరినా, మరికొన్నింటిలో శ్రమకలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. పుబ్బానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే ఉదయం బాగా ఉంటుంది.

కన్య

పూర్తిగా నెరవేరేవరకు యే వ్యవహారాన్నీ నమ్మడానికి అవకాశం లేదు. వృత్తిలో శ్రమమీద స్వల్పానుకూలత లభిస్తుంది. అధిక వ్యయం జరుగుతుంది. ఉత్తరానక్షత్ర జాతకులు మిగిలినవారికంటే ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు కొంచెం శ్రమమీద నెరవేరతాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. చిత్తాభానక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. జ్యేష్ఠానక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం బాగా ఉండదు.

ధనుస్సు

ప్రయత్నించిన పనులకు ఆటంకాలు రావడం, అనుకొని వ్యవహారాలు నెరవేరడం వంటి సంఘటనలు జరుగుతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రణాళికాలు చేస్తారు. పూర్వాషాఢానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

మకరం

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. ఉత్తరాషాఢానక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. శతభిషానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే ఉదయం బాగా ఉంటుంది.

మీనం

వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణంద్వారా కార్యసాధన చేయగలరు. విలాస వస్తువులు కొంటారు. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. రేవతీనక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మహీధ

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ అక్టోబర్ 2 వ తేదీ హైదరాబాదులోని సవరంగ్ థియేటర్‌లో 'ప్రగతి పథం' డాక్యుమెంటరీ చిత్రానికి ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. వేదికపై మంత్రి చెంచురామానాయుడు, హైదరాబాద్ మేయర్ శ్రీమతి కుముద్‌నాయక్‌లు కూడా ఉన్నారు

పరీక్షలకు ప్రైవేటుగా కూర్చొనే అధ్యాపకులకు అటెండెన్సు రాయితీ

మినహాయింపు సమస్యపై ఉస్మానియా సిండికేట్‌వైఖరి: సెనేట్ సభ్యుల ఆగ్రహం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 6: ఉపాధ్యాయులు ప్రయివేటు అభ్యర్థులుగా పరీక్షలకు కూర్చొనుటకు అటెండెన్సు రుసుంచెల్లించ నక్కరలేకుండా మినహాయింపు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్‌చేసిన తీర్మానాన్ని సిండికేట్ త్రోసిపుచ్చుటంపట్ల మొన్న ఇక్కడ సెనేట్ సమావేశంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది.

ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అబిదాలీ సెనేట్‌సమావేశానికి అధ్యక్షత వహించారు.

సెనేట్ తీర్మానాన్ని త్రోసిపుచ్చుటకు సిండికేట్‌కు అధికారంలేదని శ్రీ వి. పి. రాఘవాచారి అన్నారు.

తీర్మానాన్ని మొత్తం ఉత్తర ప్రత్యుత్తరాలను తిరిగి సిండికేట్‌కు పునఃపరిశీలన నిమిత్తం పంపాలని శ్రీ శ్రీనివాసరావు సూచించారు.

సెనేట్ చర్యలపై తీర్పుజరిపే హక్కు సిండికేట్‌కు లేదుకనుక సెనేట్ ఆమోదించిన తీర్మానాలను సిండికేట్ అమలుచేసితీరాలని డాక్టర్ నూరూర్ అన్నారు.

శ్రీ సీతారామరెడ్డి కూడా ప్రసంగించారు.

చర్చముగిసిన మీదట, మొత్తం విషయం అంతటిని పునఃపరిశీలన చేసి అమలు చేసే నిమిత్తం సిండికేట్‌కు పంపాలని సెనేట్ ఒక తీర్మానం ఆమోదించింది.

68—69 సంవత్సరంలో యూనివర్సిటీ బడ్జెటు పరిశీలనా సమయంలో కళాశాలలు, పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ప్రయివేటుగా పరీక్షలకు హాజరగుటకు అటెండెన్సుఫీజు చెల్లించ నవసరం లేకుండా యూనివర్సిటీ మినహాయింపుచేసేందుకు రు 1000 మేరకు బడ్జెటు అంచనాలో ఆదాయం నుంచి తీసివేయాలని శ్రీ వి. పి. రాఘవాచారి ఒక కొత్తతీర్మానం ప్రతిపాదించిన సంగతి ఇక్కడ గమనించదగివున్నది. ఆ తీర్మానం ఆమోదించబడింది.

1968 సెప్టెంబరు పరీక్షలలో ఉపాధ్యాయులయిన ప్రయివేటు అభ్యర్థుల నుంచి అటెండెన్సు ఫీజు వసూలు చేయటం జరిగింది. ఆ విధంగా వసూలు చేయబడిన ఫీజు తిరిగి ప్రాధ్యాయ ప్రయివేటు అభ్యర్థులకు ఇచ్చి వేయవలసిందిగా కోరుతూ ఈ విషయం విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునికి శ్రీ రాఘవాచారి తెలియ జేశారు. విశ్వ విద్యాలయం ఎదుర్కొంటున్న క్లిష్ట ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సిండికేట్ యీ ప్రతిపాదనను త్రోసిపుచ్చినదని ఆయనకు సమాధానం వచ్చింది.

—:o:—

ప్రభుత్వ వైద్యుల ప్రైవేటు ప్రాక్టీస్

కిష్ణా సివిల్ అసిస్టెంట్ సర్జన్ల విజ్ఞప్తి

బందరు, అక్టోబరు 6: ప్రభుత్వ డాక్టర్ల ప్రయివేట్ ప్రాక్టీసు నిలిపివేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి సూచనగా డాక్టర్లకు జీతంలో సగభాగం ఎక్కువ యివ్వాలని కోరుతూ కృష్ణా జిల్లా సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సంఘం నిర్వాహక సమావేశం తీర్మానించింది.

డాక్టర్ జి. వి. రత్నం అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఈ సంఘానికి అభ్యర్థులుగా శ్రీ జి. వి. రత్నం, కార్యదర్శిగా డాక్టర్ బి. కోటేశ్వరరావును ఎన్నుకున్నారు.

(స్వ. వి.)

—:o:—

అఖిలభారత హిందీ మజ్దూర్‌సభ కార్యవర్గసమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 6 : కేంద్ర ఉద్యోగుల సమ్మె అనంతర పరిస్థితిని చర్చించటానికి అఖిల భారత హిందీమజ్దూరుసభ కార్యవర్గం 13 వ తేదీన ఢిల్లీలో సమావేశమవుతుందని శ్రీ ఎస్. వి. గిరి తెలియజేశారు. ప్రభుత్వం వినియోగించిన ఆర్డినెన్సుపై చర్చిస్తారు.

సమ్మెలో పాల్గొన్నవారి పరిస్థితి కూడా చర్చిస్తారు. అఖిల భారత కార్మికసంస్థలలో లాము సంప్రతింపులు జరిపామని, ప్రభుత్వ వైఖరిపట్ల దోరణిని ఎదుర్కొనడానికి ఐక్య సంయుక్త ఉద్యమం నడపడానికి నిర్ణయించామని శ్రీ ఎస్. వి. గిరి అన్నారు.

స్టేట్ బ్యాంకు సిబ్బంది సాంస్కృతిక ప్రదర్శనలు

రాజమండ్రి, అక్టోబర్ 6: స్టేట్ బ్యాంకు ఉభయ గోదావరి జిల్లాలోని శాఖల సిబ్బంది వార్షిక ప్రాంతీయ ఆటల పోటీలు, సాంస్కృతిక ప్రతిభా ప్రదర్శన పోటీలు, ఇక్కడ రాజమండ్రిలో సెప్టెంబరు 30, అక్టోబరు 1వ తేదీలలో నిర్వహించారు.

సాంస్కృతిక ప్రదర్శన పోటీలకు 30వ తేదీ రాత్రి, గోదావరి కళా పరిషత్ సంఘం వారి హాలులో బూధరపు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. ఎస్. హనూమ్ ప్రారంభోత్సవం జరిపారు.

వక్తృత్వ పోటీలు లంగ్లముగుడు శ్రీ ఆర్. ఎం. వల్లా (రుయిత), శ్రీ కె. వి. నారాయణ, ప్రిన్సిపాల్ శ్రీమతి కౌసల్య—తెలుగులు శ్రీ కొవ్విడి లింగరాజు, శ్రీ పోతుకూచి సూర్యనారాయణమూర్తి, శ్రీమతి సెట్టి నాగేశ్వరరావు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. గాన పోటీలను శ్రీ ఎం. ఎస్. రామారావు న్యాయ నిర్ణేతగానూ—శ్రీ కొండపల్లి భాస్కరరావు, శ్రీ నిడదవోలు కొండలరావు, శ్రీమతి సెట్టి నాగేశ్వరరావు విచిత్ర వేషధారణ ప్రతిభానిర్ణేతలుగాను వ్యవహరించారు.

వక్తృత్వ పోటీలలో భీమవరం 1, కాకినాడ 7, కొవ్వూరు 1, పిఠాపురం 1, రాజమండ్రి 8, తాడేపల్లిగూడెం 1 పాల్గొన్నారు. సంగీత పోటీలలో 5 కేంద్రాలనుంచి 8 మంది పాల్గొన్నారు. విచిత్ర వేషధారణలో 4 శాఖలవారు 8 మంది, నాటికలో 5 కేంద్రాలకు చెందిన 26 గురు పాల్గొన్నారు.

బహుమతులు గెలుచుకొన్నవారు :

వాద్యపరికరాలు: -శ్రీ కాపేశ్వరరావు (కాకినాడ), గాత్రము -1, ఎస్. ఎస్. ప్రసాదరావు (పాలకొల్లు), (2) ఎం. సత్యనారాయణ (నుండేపేట).

అంగ్లవక్తృత్వము: -
(1) ఎం. ఎస్.ఎం. ప్రసాద్(రాజమండ్రి)
(2) పి. ఎల్. ఎన్. రావు

తెలుగు :
(1) బి. నాగేశ్వరరావు (రాజమండ్రి)
(2) బి. సూర్యనారాయణ

నాటికలు: -ప్రదర్శనలో "పరీక్ష" రాజమండ్రిశాఖ. దర్శకత్వం: శ్రీ వై. ప్రకాశరావు "పరీక్ష". మొదటి - శ్రీ పి. రంగారావు "ఉన్మాది".

విచిత్ర వేషము -శ్రీ డి. ఎస్. చైతన్య "ముద్దబ్బాయి" (రాజమండ్రి.)

ప్రత్యేక బహుమతి -శ్రీ ఎ. ఎస్.చంద్రరావు (రాజమండ్రి) 'ప్రజాసేవకుడు'

(స్వ.వి.)

—:o:—

విందులు వద్దు రాష్ట్రపతి వైఖరి

హైదరాబాద్, అక్టోబర్ 6 : రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ నిన్న మధ్యాహ్న భోజనానికి రమ్మని రాజభవన్‌నుంచి, రాత్రి భోజనానికి రమ్మని ఉస్మానియా విశ్వవిద్యాలయంనుంచి వచ్చిన ఆహ్వానాలను తిరస్కరించారు.

రాష్ట్రంలోని పెద్ద ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులు నెలకొని ఉండడం దృష్ట్యా, ఇక్కడ ఉన్న కాలంలో సాధ్యమైనంత సరళంగా, ప్రైవేటుగా భోజనం చేయాలని ఆయన నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

ఆలపాటి విగ్రహ స్థాపనకు తీర్మానం

తెనాలి పురపాలక సంఘం సమావేశం

తెనాలి, అక్టోబరు 6: తెనాలి పురపాలక సంఘసమావేశము చైర్మెన్ శ్రీ బండ్ల పుల్లయ్య అధ్యక్షతను ఇటీవలజరిగినది. సభమంలో శాసన మండలిసభ్యులు శ్రీ కె.రోశయ్య ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారానంతరం శ్రీ రోశయ్యను చైర్మెన్ శ్రీ బండ్ల పుల్లయ్య తదితర కౌన్సిలర్లు పుష్పహారాలతో సత్కరించారు.

కౌన్సిలుకు ఆహ్వానిస్తూ ఉపాధ్యక్షులు శ్రీ గొల్లపూడి చంద్రమౌళీశ్వరరావు, కౌన్సిలరు శ్రీ కోళ్ళపూడి జ్వాలారావు మాట్లాడారు. ఉచిత త్రిగి శ్రీరోశయ్య తమ కృతజ్ఞతను తెలియజేశారు. అనంతరం ఎజెండాలోని తీర్మానం శ్రీ కోగంటి నాగేశ్వరరావు తెనాలి మున్సిపాలిటీ నారాకోడూరు రోడ్డులో గల గృహ నిర్మాణ పథకం క్రింద పున్న యు 8—48 సెంట్లలో 5—76 సెంట్లు పాటకు పెట్టబడినది. అది పోను మిగతా 2—73 సెంట్లు భూమిని పాటదారు అక్రమంగా ఆక్రమించుకొని పరిష్కారం వేయబడినందున సదరు భూమి కూడా పాటకు పెట్టవలసినదిగాను సదరు భూమిలో పరిష్కారంతోనూ పబ్లిక్ పేరు వేయుంచవలసినదిగా తీర్మానమును ప్రతిపాదించారు. ప్రతిపక్షంవారు సదరు భూమిని కొలతలు కొలిపించి దామాషా ప్రకారం పనులు చేయవలసినదిగా సరియైన తీర్మానమును ప్రతిపాదించారు. చైర్మెన్ వోటుకు పెట్టగా శ్రీ కోగంటి నాగేశ్వరరావు తీర్మానమునకు 18 మంది, ప్రతిపక్షంవారి తీర్మానమునకు 11 మంది వోటు చేసినందున శ్రీ కోగంటి నాగేశ్వరరావు తీర్మానము నెగ్గినట్లు సభలో ప్రకటించబడింది. అనంతరం స్వర్గీయ ఆలపాటి వెంకట్రామయ్య విగ్రహమును రాజాబోడ్డుకు పడమర పైపునున్న స్థలంలో స్థాపించుటకు కౌన్సిలువారు ఏకగ్రీవంగా తీర్మానించారు. (స్వ. వి.)

—:o:—

గన్నవరంలో ప్రభుత్వోద్యోగుల గృహ నిర్మాణ పథకం

గన్నవరం, అక్టోబరు 6: గన్నవరం తాలూకా ప్రభుత్వోద్యోగుల గృహ నిర్మాణానికి నిన్న సాయంత్రం డా. కె. ఎల్. రావు శంఖుస్థాపన చేశారు. శ్రీ వి.వాసి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పీలంరాజు శేషయ్య, కొల్లూరు కోటేశ్వరరావు (ఎం.ఎల్.ఏ.) పాల్గొన్నారు. రాజాపేట రాజగోపాలరావు ప్రసంగించారు.

సమావేశపత్రాలు సమర్పించబడిన తరువాత ప్రభుత్వోద్యోగుల విభేదము స్థాపర్చు కార్యదర్శి శ్రీ వి. ఎస్. శర్మ ప్రసంగిస్తూ సుమారు 1000 మంది ప్రభుత్వోద్యోగులకు ఈ పథకం అమలు జరిగాలని, గాంధి శతజయంతి సంవత్సరంలో ఈ పథకం అమలు జరిగటం అదృష్టంగా భావిస్తున్నా మన్నారు.

పంచాయతీ సమితి కాంగ్రెసు

గన్నవరం పంచాయతీ సమితి కార్యాలయానికి నిన్న సాయంత్రం శ్రీ కారాది పారంభోత్సవం చేస్తూ కాంగ్రెసు పునర్వ్యవస్థీకరణ కార్యక్రమంతో ప్రభుత్వస్థాయిలో గ్రామపంచాయతీ, పంచాయతీ సమితి, జిల్లా పరిషత్, రాష్ట్ర ప్రభుత్వం పర్యవ్యక్తులగానే ప్రజల స్థాయిలో గ్రామకాంగ్రెసు, సమితి కాంగ్రెసు, జిల్లా కాంగ్రెసు, ప్రదేశ్ కాంగ్రెసులు నడవేస్తాయని, ప్రభుత్వానికి, కాంగ్రెసుకు పరస్పర సహకారంతో ప్రజాసమస్యలు పరిష్కారం జరగవస్తాయని.

ఇంధిరా స్వతంత్ర్యం రాకముందే ప్రజలలో నిర్భయత్వం, సత్యం, ధర్మం, ఆత్మవిశ్వాసం ప్రకాశింపజేసి స్వతంత్ర్యం సాధించుకొనిగారని, దేశాభివృద్ధి, దేశపునర్నిర్మాణం కూడా ఆ మార్గాలద్వారానే నిర్వహింపబడుతుందని, తమ విశ్వాసాన్ని ప్రకటించారు.

రాష్ట్రంలోని 438 మండలాలలో అక్టోబరు 3 వ తేదీ ఎన్నికలు జరిగాయని, అన్ని జిల్లాకాంగ్రెసు కమిటీలు అక్టోబరు 10, 15 తారీఖుల మధ్య ఎన్నికలు జరుపుతారని ప్రకటించారు.

తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ముత్యాల వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు. శ్రీ పేట బాపయ్య సమాచారస్కరణ చేశారు. శ్రీ షిండే హేర్కొన్నారు.

ఆహార పరిస్థితి

నిరుత్సాహకరం కాదని శ్రీ షిండే వివరణ

చండీగఢ్, అక్టోబర్ 6 : దేశంలో ఆహార పరిస్థితి, కొంతమంది పత్రికలన్నంత నిరుత్సాహకరంగా ఏమీ లేదని నేను ఇక్కడ విలేకరులు గోష్ఠిలో కేంద్ర ఆహార, వ్యవసాయ సహాయమంత్రి శ్రీ అన్నాసాహెబ్‌షిండే పేర్కొన్నారు.

రాజస్థాన్‌లో అనావృష్టి కొనసాగుతూ ఉండటం చేత అక్కడ పరిస్థితి క్లిష్టముగా ఉన్నది కాని, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మైసూరులలో పరిస్థితి బాగా వర్షాలు పడుచుండటం మెరుగు కాగలదని భావిస్తున్నామని అన్నారు.

ఎగుమతి ప్రాంతాలైన బెంగాల్, అస్సాం, మైసూరు, కొరాపుట్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ఆహార పరిస్థితి సజావుగా ఉన్నదని శ్రీ అన్నాసాహెబ్ షిండే అన్నారు. పంజాబ్, హర్యానాలలో మామూలుకంటే తక్కువ వర్షం పడినప్పటికీ, ప్రస్తుతం సంవత్సరం కంటే ఈ సారి ఖరీఫ్ పంట ఎక్కువగా ఉంటుందని అనుకుంటున్నామని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం దేశంలో 102 మిలియను (1 కోటి 20 లక్షల) టన్నుల ఆహార ధాన్య ఉత్పత్తి లక్ష్యం సాధించటం జరుగుతుందా లేదా అనే విషయం ఇప్పుడే చెప్పటం కుదరదనీ, చాలావరకు ఉత్పత్తి వర్షాలపైన ఆధారపడి ఉన్నదనీ అన్నారు.

1968 జూన్‌నెలలో సంవత్సరంలో భారత్, అమెరికా, తదితర దేశాలనుంచి 7 మిలియను టన్నుల ఆహారధాన్యాలను దిగుమతి చేసుకొంటుందనీ, ఇలా సంవత్సరం 9 నుంచి 10 మిలియన్ టన్నుల వరకు దిగుమతి చేసుకోబడినదనీ ఆయన అన్నారు.

ఈ సంవత్సరం దేశంలో 95 మిలియన్ టన్నుల మేరకు ఆహార ఉత్పత్తి ఉంటుందని అంచనా వేయటం ఆధారంగా దిగుమతి చేసుకోవలసిన ధాన్యం ఎంత ఉండాలో లెక్క కట్టడం జరిగిందనీ, ఆహారోత్పత్తికి సంబంధించిన అంచనా సరి అయినదనీ బుజువు అయిందనీ అన్నారు.

దిగుమతి చేసుకున్న 7 మిలియన్ టన్నులో 6 మిలియన్ టన్నులు అమెరికా నుంచి, సుమారు 1 మిలియన్ టన్నులు కెనడా, ఆస్ట్రేలియా, తదితర దేశాలనుంచి దిగుమతి చేసుకోవటం జరుగుతుంది. ఈ దిగుమతి చేసుకొనే ఆహారధాన్యాలలో 3 నుంచి 4 మిలియన్ టన్నుల మేరకు బఫర్ నిల్వలను ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వం సంకల్పించిందని శ్రీ షిండే హేర్కొన్నారు.

జి సి ఐ. ఎం, ఎల్. ఐ. ఎమ్ వైద్యుల దుస్థితి

నేషనల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 6 : ఆలోపతి ఎల్.ఎం.పి. వైద్యులలో సమానమైన శిక్షణ పొందటమేగాక, ఆయుర్వేదంలో శాస్త్రీయ శిక్షణ పొందిన జి.సి.ఐ.ఎం., ఎల్.ఐ.ఎం. వైద్యుల పరిస్థితి ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత సమాంతరపరిస్థితి పోయిందని ఇటీవల ఇక్కడ విజయవాడ వైద్య సంఘ హాలులో వైద్య ప్రజారోగ్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీంఅలీఅన్సారీకి నేషనల్ మెడికల్ అసోసియేషన్ (ఆంధ్రప్రదేశ్ బ్రాంచి) తరపున సమర్పించబడ్డ మెమొరాండంలో పేర్కొన్నారు.

సంఘ అధ్యక్షులు శ్రీ బి. ప్రభాకరరావు సమర్పించిన ఈ మెమొరాండంలో తమను కూడా ఆలోపతి వైద్యులలాగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ (ప్రాక్టిషనర్సు) ఆక్టు 1967 లోని 6వ బిల్లు క్రింద రిజిస్టరు చేయటమో లేక మద్రాసులోని ఇన్‌టర్మీడియేట్ మెడికల్ ప్రాక్టిషనర్సు ఆక్టు 1956 మాదిరిగా ప్రత్యేక షెడ్యూలు క్రింద రిజిస్టరు చేయటమో జరగాలని కోరారు. గెజిటెడ్ ఉద్యోగాలకు తమనుకూడా అర్హులుగా గుర్తించాలని అభ్యర్థించారు.

దేశంలో కొన్ని రాష్ట్రాలలో మాదిరిగా ఎల్.ఐ.ఎం. వైద్యులకు ఒక 6 నెలల కన్‌డెన్సుడ్ డి.ఎం.ఎస్. కోర్సును ప్రభుత్వం నిర్వహించాలి అని సూచించారు.

దేశంలో ఆయుర్వేద విధానాన్ని రూపొందించేందుకు సలహానిచ్చే కేంద్ర కమిటీలో కేంద్ర ప్రభుత్వంచే నియమింపబడ్డ తమ సంఘ సభ్యులు డా. ఎం. హనుమంతరావును అభినందించారు. ఆయన మన రాష్ట్రం తరపున ఏకైక సభ్యుడు అని పేర్కొన్నారు.

తరువాత ఆయుర్వేద అకాడమీ తరపున డా. ఎ. సత్యనారాయణశాస్త్రి మరొక మెమొరాండం సమర్పిస్తూ అకాడమీ నిర్వహిస్తున్న కార్యకలాపాలను వివరించి ప్రభుత్వం విజయవాడలో నెలకొల్పనున్నట్లు 50 పడకల ఆయుర్వేద ఆసుపత్రికి తమ అకాడమీకి చుండూరి వెంకటరెడ్డిగారిచేతనే వారు బహూకరించిన భవనాన్ని ప్రభుత్వానికి ఇవ్వడం, ప్రభుత్వం అనుమతించటం జరిగిందని, అందువల్ల ఇక కాలయాపన లేకుండా వెంటనే నెలకొల్పవలసిందిగా అర్థించారు.

విజయవాడలోని ఆయుర్వేద కళాశాలను ప్రభుత్వం తీసుకుని విశ్వవిద్యాలయానికి అనుబంధ కళాశాలగా రూపొందించ నిశ్చయించి నందుకు తమ కృతజ్ఞత ప్రకటించి వెంటనే తగు కృషి చేయవలసిందిగా కోరారు.

మంత్రి శ్రీ ఎం. ఇబ్రహీంఅలీఅన్సారీ తమ సమాధానంలో తరుణ సమస్యలు పరిష్కరించిన మెమొరాండాలలో పేర్కొన్న అంశాలను తాము తప్పక వెంటనే పరిశీలించగలమని నిపోలు ఇచ్చారు.

డా. ఎస్. హనుమంతరావు వందనసమర్పణ చేశారు.

—:o:—

పశ్చిమ గోదావరి అనావృష్టి ప్రాంతాలు

—శ్రీ ఐ జి. నాయుడు పర్యటన

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, అక్టోబరు 6 : పశ్చిమ గోదావరి నెట్టు ప్రాంతంలో అనావృష్టికి గురైన ప్రాంతాల స్థితిగతులు పరిశీలించే నిమిత్తం పంచాయతీ రాజ్య కమీషనర్ శ్రీ ఐ. జె. నాయుడు, జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం, జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ చేగొండి హరిరామ జోగయ్యలు ఇటీవల చింతలపూడి, ఏలూరు, కొవ్వూరు తాలూకాలలో పర్యటించారు.

ధర్మాజీ గూడెంలో వారికి స్థానిక శాసన సభ్యులు గడ్డె విష్ణుమూర్తి, చింతలపూడి సమితి అధ్యక్షులు శ్రీ మందలపు సత్యనారాయణమూర్తి, గడ్డె వెంకటేశ్వరరావులు స్వాగతం ఇచ్చారు. ధర్మాజీ గూడెంలో పెద్ద చెర్వు క్రింద పున్న 380 ఎకరాలలో 90 ఎకరాలు మాత్రం సాగైందనీ, అదీ ఎండిపోయిందనీ, చెప్పారు. ఈ చెర్వుకు తమ్మిలేరు నుండి, పాలవాగులకు ఏటి కాలువ వరకు కలదనీ, దాని బాగు చేతకు రైతులు మొన్న 1 లక్ష విరాళమిచ్చి త్రవ్వించుకున్నారనీ, దానికి కొంత భాగము గోడకట్టవగాని నిలవదనీ, ప్రభుత్వం కరువుపనిక్రింద ఆ కట్టకట్టవలసినదనీ కోరారు. శ్రీ నాయుడు రైతులు ఆ గోడ కయ్యే ఖర్చు 1నర లక్షలో సగం భరించేందుకు ముందుకువస్తే, అలాగే నిర్మించడానికి వీలౌతుందన్నారు. గ్రామంలో మంచినీటి నిమిత్తం త్రవ్విన గొట్టపు బావికి గ్రామస్థులు పంపు ఏర్పాటు చేసికుంటే, కరువుపనులనుండి సిమెంటు తొట్టి, పంపులు ఏర్పాటు చేయిస్తామన్నారు.

చింతలపూడిలో, శ్

కేంద్ర రంగంలో వాణిజ్య సంబంధ పెంపు పథకాలు

ప్రణాళికా సంఘానికి కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, అక్టోబరు 6: వాణిజ్య సంబంధ ఉత్పత్తి పెంపునలకు సంబంధించిన ప్రణాళికా పథకాలు కేంద్ర రంగంలో ఉండాలని, కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రణాళికా సంఘానికి సూచించింది.

కేంద్రం ఆర్థిక సహాయం చేస్తున్నప్పటికి ప్రస్తుతం ఈ పథకాలు రాష్ట్ర రంగంలో ఉంటున్నాయి. రాష్ట్రప్రభుత్వాలు లోటోత్పత్తి పట్ల ఎక్కువ శ్రద్ధలో ఉండడంవల్ల ఈ పథకాలపట్ల అంతగా ఆసక్తిగాని, శ్రద్ధగాని చూపడం లేదని చెప్పబడుతున్నది.

గడచిన మూడు ప్రణాళికల్లో వాణిజ్య సంబంధ ఉత్పత్తి పెంపుదలకు సంబంధించిన పెద్దవి పథకాలు అమలుకాకుండా ఉండిపోయాయి.

ఈ కారణంవల్ల, విదేశీమారకం ఆర్జన పెంపుదలకుగాను వాణిజ్య సంబంధ ఎగుమతి పట్ల, వాణిజ్య శాఖ ఆత్రుతవల్ల, వాణిజ్య సంబంధ ఉత్పత్తి పెంపుదల పథకాన్నీ కేంద్ర రంగంలో ఉండాలని, పెట్టుబడి అంతా కేంద్రం సమకూర్చాలని వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రణాళికా సంఘానికి సూచించింది. పథకాల అమలు, పర్యవేక్షణంలో కేంద్రానికి ఇతోధిక అధికారం ఉంటుంది.

వాణిజ్యశాఖ ప్రతిపాదనకు వ్యవసాయ శాఖ ఆమోదం తెలిపిందన్న ప్రణాళికా సంఘం అభిప్రాయంకోసం ఎదురు చూస్తున్నదని తెలుస్తుంది. రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయాలను తెలుసుకొని ప్రణాళికాసంఘం ఒక నిర్ణయం చేయగలదని తెలుస్తున్నది.

పరిశ్రమల అభివృద్ధికి చర్యలు

(7 వ కాలం తరువాయి)

ఈ సమావేశం అభిప్రాయపడింది.

విద్యుచ్ఛక్తి విషయంలో, పరిశ్రమలకు పెట్టు తగ్గించమని విద్యుచ్ఛక్తి మండలిని కోరాలని, విద్యుచ్ఛక్తి [illegible] తగ్గించని పక్షంలో, ప్రభుత్వం పబ్లిక్ యుటిలిటీ వారని కూడా సంపో యివ్వడం జరిగింది.

ఇనిగాక, కొన్ని పరిశ్రమలలో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ, ఆర్థికాభివృద్ధి సంస్థ మొదలైనవికూడా ఏకైకనంతమేరకు నాటాలు కలిగి వుండడం కూడా సబబని ఈ సమావేశంలో తేల్చారు.

పారిశ్రామిక రంగానికి కేటాయించిన ప్రణాళికా నిధుల నుంచి పరిశ్రమల నిమిత్తం అప్పులు యివ్వడం కూడా ఏకైకనంతవరకు తగ్గించడం సమంజసమని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది. అప్పులు యివ్వడానికి బదులు, పబ్లిక్ భూంకు సౌకర్యాలు ఏర్పాటు చేయడం పైన పెట్టించడం అవసరమవుతుందని వారు అభిప్రాయ పడ్డారు.

ఈ చర్యలేగాక యిప్పుడు వున్న పరిహేడు పారిశ్రామిక వాడకుకూడుగు, వాహన సరకులు, చర్మ వస్తువులు, పెట్రో—రసాయనిక వస్తువులు, ఎంక్రాచ్స్ పరిశ్రమల నిమిత్తం నాలుగు ప్రత్యేక పారిశ్రామికవాడలు నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పించింది.

వాహనసరికరాలకు సంబంధించిన పారిశ్రామిక వాడను అప్పుడే నిజయవాడలో ఒకటి నెలకొల్పడం జరిగింది. పెట్రోలియం, రసాయనిక వస్తువుల వాడకం విషయంలో, సాంకేతిక నిపుణులను సమగ్ర దర్యాప్తు జరిపి ఒక నివేదిక తయారుచేయవలసిందని కోరినట్లు తెలుస్తున్నది.

ఎంక్రాచ్స్‌కు సంబంధించి, పరిశ్రమల శాఖకేంద్ర ఆణుశక్తి మండలితో సంప్రతింపులు జరుపుతున్నది. ఈ వాడకు సంబంధించి ఆణుశక్తి కేంద్రంవారు ఒక నివేదిక త్వరలో తయారు చేయగలరని తెలుస్తున్నది.

ఈ సమావేశంలో పాల్గొన్న ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ ఎన్. జి. రంగా, ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎ. ఎన్. ఝా, రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ కాకు, ప్రభుత్వ సలహాదారు శ్రీ ఎ. ఎన్. రెడ్డి, సమావేశ కార్యదర్శులు శ్రీ ఎం. ఎ. ఖాదీర్, రెవిన్యూ మంత్రి శ్రీ పి. టి. రాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎస్. రెడ్డి, కుమారి పద్మజానాయుడును కూడా చిత్రంలో చూడవచ్చు.

దేశ సమస్యలపై కేంద్రం వైఫల్యం

స్వతంత్ర పార్టీ మహాసభలో రంగా ఆరోపణ: విదేశీ విధానంపైకూడా నిశిత విమర్శ

స్వరాజ్యనగర్, (భువనేశ్వర్) అక్టోబరు 6: దేశంలోని అధికారపక్షం జాతీయ సమస్యలను ఎదుర్కొనడంలో, జాతీయ వైఖరిని రూపొందించుకునేందుకు అన్ని ప్రజాస్వామిక పక్షాల సహకారం పొందడంలో నూ విఫలమైందని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్ జి రంగా నేడు ఆరోపించారు.

సజీవమైన ప్రజాస్వామిక ప్రణాళికను తయారుచేసి, అమలుచేసే తాహతు కేంద్ర ప్రభుత్వానికి లేదనీ, "పోలీసుశాఖ మొదలుకొని సచివాలయం సిబ్బంది వరకు ప్రజలలో అన్ని వర్గాలవారి విశ్వాసాన్ని ఈ కాంగ్రెసు ప్రభుత్వం కోల్పోయినందున" సమ్మెట ఘోరాలు ఈ నాడు సరిపాటి అయ్యాయనీ కూడా ఆయన నేడు ఇక్కడ స్వతంత్ర పార్టీ ఐదవ జాతీయ మహాసభలో ప్రకటించినట్లు అన్నారు.

"గుజరాత్, ఆంధ్రాన్ని అంటుతున్న ధరలు అవినీతి, ప్రభుత్వం అనుసరిస్తున్న లోపభూయిష్టమైన సన్నగిల్లిన పథకాలు, విధానాల ఫలితమే" నని కూడా ఆయన తెలియజేశారు.

జాతీయ సమైక్యతా మండలిని గురించి శ్రీ రంగా ప్రస్తావిస్తూ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ మండలిని ఏర్పాటుచేయడంలో "ప్రభుత్వం యొక్క సరళక ప్రభావాన్ని" ప్రదర్శించారని ఏమర్మించారు. దీని పక్క భాష ఆధ్వ సంఖ్యాక వర్గాలు కాని, మత అల్పసంఖ్యాక వర్గాలు కాని పట్టిష్టం చెందబోవన్నారు.

మహారాష్ట్ర, మైసూరు మధ్య సరిహద్దు తగాదాలను పరిష్కరించడంలో కేంద్ర మంత్రుల వైఫల్యాన్ని గురించి ఆయన ప్రస్తావించారు. పశ్చిమదేశ జలాలపై మధ్యప్రదేశ్, గుజరాత్‌ల మధ్య కల వివాదాన్ని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెచ్చిన చట్టకంటే ఆదుపు, సెన్సార్ షిప్ బిల్లును గురించి

(6 వ పేజీలో

రాజాజీ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

పెద్దపెట్టున మార్పులు జరగాలి" అని రాజాజీ ఉద్ఘాటించారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ప్రస్తుతం లాటిన్ అమెరికాలో జరుపుతున్న పర్యటనను శ్రీ రాజగోపాలాచారి ప్రస్తావిస్తూ విమర్శించారు. "ఈ పర్యటనలు దేనికి ?" అని ఆయన ప్రశ్నించారు.

ప్రపంచ పర్యటన సరదానాగే ఉంటుంది. ఎర్ర తివాచీలు, ముఖ్యంగా పుచ్చుకునే మద్యం వలె హుషారు కలిగిస్తాయి. దేశంలో ఖర్చుపడుతున్న ఏ స్థితికి సమస్యలు? అవసరాలను బట్టి పరిశ్రమలు ఇక్కడ సాధ్యం కాదని అంటున్నారు. మరి ప్రభుత్వం ఏని జరిగేది ఎట్లా? ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వానికి విశ్వాసపాత్రులుగా ఉండాలన్న నిబంధన చట్టు సమ్మతమైనదే. కాదనిన జీత, భత్యము రాబట్టుకునేందుకు సమ్మెలు చేయాలని గాని, మండకొడిగా పని చేయడం, లేదా తదితర విధ్వంసక పద్ధతులను అవసరించాలని గాని వారు ఎంత మాత్రం ఆలోచించరు. అయితే ఉద్యోగుల సాధకబాధకాలను అవసరాలను గమనించి సరాలంగా తగు సవరణ చేయవలసిన విధి ప్రభుత్వానికి కూడా ఉన్నది. ఇది ఖర్చుతో కూడిన పని కాబట్టి, ప్రభుత్వాదాయంతో ముడిపడింది. అని ఆయన వివరించారు.

ప్రత్యక్ష పన్నులను హెచ్చించే అవకాశం లేదనీ వాటిని హెచ్చిస్తే ఆదాయం పెరుగక పోగా తగ్గుతుందనీ రాజాజీ అన్నారు. పరోక్షపు పన్నులు పెరిగితే పేదవారిపై భారం నిలివిగా పడటం, జీవన వ్యయం పెరగడం, తత్ఫలితంగా ప్రభుత్వ వ్యతిరేక భావం ప్రబలడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వానికీ, దాని సిబ్బందికి మధ్య సంఘర్షణ అనివార్యమైనది. సరిపోనా సిబ్బంది భక్తివిశ్వాసాలు చూరగొనలేని ప్రభుత్వం వల్ల మనకు ప్రయోజనం లేదు. ఆర్థికంగా ప్రతిష్టంభన ఏర్పడక ముందే ప్రభుత్వ వ్యవస్థలో ఈ ప్రతిష్టంభన ఏర్పడ బాన్పబట్టి మనం దివాళా కోరు పరిస్థితులలో చిక్కుపడ్డామని ఋజువు అయింది. ప్రభుత్వానికి తన సిబ్బంది సేవలు అనివార్యమైనా వారి డి సరియైన జీతాలు ఇచ్చే వీలు లేక సతమవ్వడంటే దివాళాకోరు పరిస్థితులలో చిక్కుకొనడం కాక మరేమీ కాదు అని ఆయన వివరించారు.

"ప్రభుత్వం తన ఖర్చును ఎదుర్కొనగలిగేలాగు ప్రత్యక్ష లేదా పరోక్ష పన్నులు విధించే అవకాశం లేక పోవడం వల్ల దివాళా కోరుతనం. పరిశ్రమలలో ప్రతిష్టంభనకంటే కూడా ఈ సంగతి స్పష్టంగా తెలుస్తోంది. మన సివిలియన్ సిబ్బందికి తగిన జీతాలు ఇవ్వగలిగేందుకు అమెరికానుగాని, రష్యానుగాని సహాయం కోరే ఆస్కారం లేదని చెప్పనవసరం లేదు. ప్రభుత్వం కళ్ళు మూసుకుని ఈ పరిస్థితిని ఇక ఎంత మాత్రం నిర్లక్ష్యం చేసే వీలు లేదు" అని రాజాజీ హెచ్చరించారు.

వ్యవసాయ క్షేత్రాలు

ప్రతిరాష్ట్రంలో కనీసం ఒకటి ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 : నాల్గవ ప్రణాళిక కాలంలో వివిధ రాష్ట్రాలలో పరిస్థితి ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన పథకాలను భారత ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ వ్యవసాయ క్షేత్రాలకు కావలసిన సాధన సంపత్తిని రమ్య ఉపితంగా సమకూరు చేస్తుంది.

ప్రస్తుతం ఒరిస్సా, పంజాబ్, హర్యానాలలో మూడు క్షేత్రాలు పని చేస్తున్నాయి. మైసూరు, కేరళలలో పరి రెండు క్షేత్రాలు త్వరలో ఏర్పడుతున్నాయి.

ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం ఉండాలని కేంద్రం సంకల్పించింది. (యు.ఎస్.ఐ.)

ఐ.డి.ఎ.కు నిధుల కేటాయింపులో కోత

ప్రపంచ బ్యాంకుకు సంకటస్థితి

వాషింగ్టన్, అక్టోబర్ 6 : ప్రపంచ బ్యాంకుకు చెందిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నిధుల తరుగును పూరించడానికి 16 కోట్ల డాలర్లు కావలసి ఉన్నదని, అమెరికా సెనెట్‌లోని విదేశ సంబంధాల ఉపసంఘం ఇందుకు అభ్యంతరం తెలిపిందని ప్రపంచ బ్యాంకు అధికారులు నిన్న ఇక్కడ తెలియజేశారు.

డెమొక్రాట్ సెనెటర్ స్టువార్ట్ సిమింగ్టన్ ప్రతిపాదించిన సవరణలను బట్టి, అమెరికా ఆర్థికమంత్రికి, ప్రపంచ బ్యాంకు నిధులపై సాటిగా అభిప్రాయ రాబడికి మించి, ఐ.డి.ఎ. నిధులు మంజూరు చేయరాదని ఆదేశాలు పంపబడినవి.

ఈ చర్యవల్ల భారత్ ఋణాల చెల్లింపు పరిస్థితి మెరుగుపడటం కష్టతరమవుతుంది. ఐ.డి.ఎ. నుంచి తక్కువ వడ్డీ రేటుపై దీర్ఘకాలిక ఋణాలు తీసుకోవడం మరింత కష్టమవుతుందని భావిస్తున్నారు.

ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ గవర్నర్ల బోర్డు 22వ సమావేశానికి భారత ఆర్థిక శాఖ అధికారులు హాజరవుతున్నారు.

ఋణాల సత్వరంగా మంజూరు కావడం, నిధులు పెరగకపోవడం జరుగుతున్నందున అమెరికా చర్యవల్ల ఐ.డి.ఎ. సంకట స్థితిలో పడుతుందని ప్రపంచ బ్యాంకు వర్గాలవారు చెప్పారు.

గత ఏడాదిలో ప్రపంచ బ్యాంకు 17 కోట్ల డాలర్ల రాబడి వచ్చింది. దీనిలో 7.5 కోట్ల డాలర్లను ఐ. డి. ఎ. నిధులకు బదిలీ చేసింది. మిగతాది రిజర్వు చేయబడింది.

ఐ.డి.ఎ.కు సెనెటర్ సిమింగ్టన్ చాలా కాలంగా వ్యతిరేకిస్తున్నారు.

ఆఫ్రికా దేశాలకు ఆర్థిక సహాయం

—ప్రపంచ బ్యాంకికి విజ్ఞప్తి

వాషింగ్టన్, అక్టోబరు 6 : ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థల సంగింపు సమావేశం మొన్న ఇక్కడ జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆఫ్రికా దేశాల ప్రతినిధులు తమ దేశాలలోని ఆర్థిక ఇబ్బందులను వివరించి, పరిశీలన, కార్యక్రమానికి స్వస్తి చెప్పి తక్షణ సహాయానికి చర్యలు గైకొనాలని గట్టిగా పత్తిడి చేశాయి.

టాంజానియా, సిర్రాలియోన్, సెంట్రలీ ఆఫ్రికన్ రిపబ్లికన్, సూడాన్, ఉగాండా, నైగర్‌లు ప్రపంచ బ్యాంకును పై విధంగాకోరాయి.

ప్రపంచ మార్కెట్‌లో తమ సరుకులకు ధర లేదని, స్వల్పవడ్డీ పై ఋణాల మంజూరుకు ఐ. డి. ఎ. వద్ద నిధులులేవని, వల్ల ప్రపంచ వాణిజ్యంలో ఆఫ్రికా దేశాల పాత్ర తగ్గిపోతున్నదని పేర్కొన్నారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ 1967 లో ప్రత్యేక ఋణ సౌకర్యాల పథకం ప్రవేశపెట్టనందిని, కనీసఆఫ్రికా దేశాలు ఎలాంటి ప్రయోజనం లభించడం లేదని నైగర్ ఆర్థిక మంత్రి తెలియజేశారు.

రాష్ట్రపతి హైదరాబాదు పురోగమనం

హైదరాబాదు, అక్టోబరు 6 : రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్, గవర్నర్‌తో కలసి నేడు విజయవాడనుంచి ఇక్కడకు తిరిగి వచ్చారు.

కె. శరత్‌చంద్రమోహన్ బి. ఎస్. సి., రాజియా సుల్తానా బి. ఎస్. సి., ఎస్. విజయలక్ష్మి [illegible]

సభాపతుల సంఘం నివేదిక

త్రివేండ్రం సమావేశం ఆమోదం

త్రివేండ్రం, అక్టోబర్ 6—1967 లో న్యూఢిల్లీలో జరిగిన శాసన సభ అధ్యక్ష సమావేశం నిర్ణయానుసారం లోక్‌సభాపతి నియమించిన సభాపతుల సంఘం వారి తీర్మానాలను శాసనసభల అధినేతలు సమావేశం వారు ఆమోదించారు.

దేశంలో జాతీయంగా ఎదురవుతున్న కీలక సమస్యలను ఎదుర్కొని పార్లమెంటు శాసనసభలు సమర్థవంతంగా పనిచేయడానికి సంబంధించి అంశాలపై ఆ సిఫారసులు చేశారు. రాష్ట్రపతి శాసనసభ కార్యాలయాలకు స్వతంత్ర భారత పార్లమెంటరీ సర్వీసు, సంప్రదాయాలు, ఆచరణీయ విధానాలు మొదలైన అంశాలు ఉన్నాయి. సమావేశానికి ముఖ్యాంశాలను శ్రీ సంజీవరెడ్డి, ఆయన ప్రసంగంలో పేర్కొని ఉన్నారు. సంఘం నిర్ణయించిన రోజంతా చర్చించారు.

ప్రతినిధుల గౌరవార్థం కేరళ గవర్నర్ శ్రీ విశ్వనాథ ఏందు చేశారు. సాయంత్రం శ్రీ సంజీవరెడ్డి ఏందు చేశారు.

కేరళ సభాపతి శ్రీ దామోదరన్‌పిల్లై పోజనం ఏర్పాటు చేశారు.

[illegible] సమావేశం నేడు ముగుస్తుంది.



విజయవాడలో గాంధిపర్వ లోపై నిర్మించిన గాంధి స్మారకస్తూపాన్ని రాష్ట్రపతి 6 వ తేదీ ఉదయం ఆవిష్కరించినప్పుడు [illegible] కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు

ఎం.బి.బి.ఎస్. కోర్సులో ప్రవేశం: ఎన్నికైన అభ్యర్థుల జాబితా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 6: 1968—69 సంవత్సరం ఇంటిగ్రేటెడ్ ఎం. బి. బి. ఎస్. కోర్సులో ప్రవేశానికి నిర్ణయించిన అభ్యర్థుల జాబితా:

తెలంగాణా ప్రాంతం షెడ్యూల్డు కులాలు: (మల్టిపర్పస్) బి. వాసుదేవరావు, బి.ఎస్.విజయరాఘవరావు, వి. పి. రాజేందర్, వై. రాజేందర్, ఎం. నరసింగరావు, టి. కనుం నయిన్, పి. కోమరయ్య, ఎం. బిక్షపతి, ఎస్. జయప్రకాశ్, ఎ. నరసింహారావు, వినోద్‌సాగర్ ఎస్. నాతా, ఎం. పిరుబిరకర్, ఎ. ఎం. కృష్ణారావు, సి. హెచ్. కె. కిషన్, బి. కిషన్‌రావు, పి. రాజ కుమార్, సి. దిలీప్‌కుమార్.

షెడ్యూల్డు కులాలు: (పి.యు.సి.) గీలా కృష్ణస్వామి, పి. కృష్ణకుమారి, కాపల వెంకటరావు, కె. రేఖాదేవి, బాబూరావు, రుక్మిణిబాయ్, జి. అశోక్, ఎస్. సంజీవరావు, దట్టు తమలూరల్, ఇ. రఘురాములు, కె. చీరాలు, డి. విజయలక్ష్మి, ఎ. రాజేందర్, సి. హెచ్. ముత్యాలు, ఎస్. శోభారాణి, ఎస్. మీరారాణి, ఎ. దీపక్ రాజు.

షెడ్యూల్డు కులాలు (మ్రమం): పి. గండయ్య, కర్నుకుమార్, ఎస్. జనార్దనరావు, ఎస్. పుష్ప, కె. పూర్ణ చందర్, సి.ఎస్.విజయకుమార్, బి. వందనాదేవి, బి. గంగారాం.

షెడ్యూల్డు జాతులు (మల్టి పర్పస్): జె. మనోరమ, ఎస్. విక్రమ్ కుమార్, బి. గోవర్ధన్, పి.ఉప్పలయ్య, జి. యాదయ్య.

షెడ్యూల్డు జాతులు (పి. యు. సి.): కె. వజ్రమ్మ, జె.అర్జున్‌కుమార్, ఎస్. బి. కృష్ణవేణి.

మహిళా అభ్యర్థినులు (మల్టి పర్పస్): బి. కరుణారెడ్డి, వి. భాగ్యలక్ష్మి, కె. ఆర్. గీత, వేదకుమారి, టి. విజయలక్ష్మి, జయరాణి, కె. వసంత, నవివో సుల్తానా, వసుధ మహేశ్వర్, పి. రుద్రమదేవి, ఎస్. కనకదుర్గ, ఎస్. అర్జున్‌జ్యోతి, కె. శ్యామల, కె. శాంతలక్ష్మి, రిజ్వాసుల్తానా, రంజనా పటేల్, ఇందిరాదేవి, మహేంద్రరాయకోటయ్య, మాలతి కె. చారి, డి. సంయుక్త, బి. బాల నాగేశ్వరి, పి. లోకరాణి, కె. ఎస్. బాలామణి, సి. హెచ్. ఇందిర, లతీనా సుజాత్, వి. కె. శాంతిమతి, అతర్ కతీజా, శకీలా సుల్తానా, గ్రేస్ వేదవతి, ఎం. రేణుకారావు, సుధాదేవి, వి. విమలాదేవి.

మహిళా అభ్యర్థులు (పి. యు. సి.) రేఖా నాయుడు, రత్నప్రభ. డి. కల్పన, బి. కల్యాణి, రేఖారాయ్, కొప్పులవాణి, వి. త్యాగా హనుమయాన్, షీలా నారాయణరావు, భాజా బీగం టి. ఆదిలక్ష్మి చౌదరి, పరుక్, అమిన్ డి. రజేశ్వరి, కుమ్‌కుమ్ బనిక్, శశి కిరన్, స్వాధీన రంగనాథం, బి. జయశ్రీ, పి. నలిని, ఎం. చంద్రకళాదేవి, బి. వెంకట సుగుణ, సయిదా జహీదా, వి. భాగ్యలక్ష్మి, అహ్మద్ ఫతిహా, లూపం జి. అమిన్.

మహిళా అభ్యర్థినులు మిశ్రమ జాబితా: ఎస్. రజినీరాణి, జి. జయశ్రీ, రేణుక, నఫీసా బాయ్, సురయా మునీర్, షి ఎస్. సీతా కుమారి, నజీర్ ఫతిమా, ఎల్. కె. జాన్సిలక్ష్మి, ఎస్. ఎస్. పద్మిని, అతియా అనఫ్, బి. సత్యవతి, మన్‌మోహన్ కౌర్, సరళా సాంబి.

మల్టీ పర్పస్ అభ్యర్థులు (పురుషులు) జి. వెంకటేశాచార్య, జి. విజ్ఞప్రసాదరావు, సయ్యద్ అబ్దుల్ హఫీజ్, వై. సాంబశివరావు, సయ్యద్ ముజఫర్ మునీర్, బద్రుద్దీన్ మజీద్, పి. శ్రీరామరెడ్డి, సి. ఎస్. వి.నరసింహారెడ్డి, డి. మహిపాల్‌రెడ్డి, ఎస్. శ్రీధర్ కీర్తన్, జి. అనంతరెడ్డి, వి. ఎల్. సి. పి. శ్రీని

(మిగతా 1 వ కాలంలో)

భద్రతామండలి ఉపసంఘానికి భారత్ అధ్యక్షత

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 : భద్రతామండలిలో దక్షిణ రొడీషియాపై ఆంక్షలను సంబంధించిన సంఘం అధ్యక్ష పదవికి భారత దేశం ఎన్నికయింది. భారత ప్రతినిధి ఈ పదవిలో మూడు నెలల పాటు ఉంటారు.

మేహరాజ చింతామణి

శరీరములో గల్గు నానా విధములైన చర్మవ్యాధులకు శ్రేష్టమైన లేహ్యము

జిల్లటి పుళ్ళు, శరీరం నల్లబడుట, నానా విధమైన తామర వ్యాధులు, మేహ పుండ్లు, దురద మొదలగు చర్మ వ్యాధులను పోగొట్టును. కావలసినవారు ఇంటికి గేదా వి.పి.పి. ద్వారా పంపబడును. ఔషధము హా 10/—

శ్రీ అంబికా మెడికల్ హాల్

[illegible] 1100, [illegible] కుమరప్ప మొదలి వీధి, (మురుగన్ టాకీస్ సమీపం), మద్రాసు-1. ఫోన్: 37533

మీ పళ్లు నాశనముకాకుండా బలపరచు గొప్ప సాధనము బినాకా ఫ్లోరైడ్

పళ్లు ఎందుకు చెడిపోతాయి ?

ముందు, పళ్ళలో ఇరుక్కొన్న ఆహారపుటణువులు ఆమ్లములుగా (యాసిడిగా) విడిపోతాయి.

తరువాత, ఆమ్లములు పళ్ళకు రక్షణ ఇచ్చే దంతికను (ఎనామిలును) బలహీనం చేస్తాయి. ఫలితం-పళ్ళయొక్క ధాతువులు నాశకారక క్రిముల చర్యకులోనై, చెడిపోతాయి. దీనివలన నొప్పి పుట్టే పంటిపుప్పి తయారై, బహుశా పళ్లుకూడా ఊడిపోవచ్చు.

ఏం చేయాలి

పంటి దంతికను ఫ్లోరైడుతో బలపర్చండి. ఫ్లోరైడ్ దంతికతోచేరి, నాశమును ఎదుర్కొనుటకు పళ్ళకు అదనపు ధృఢత్వమును ఇస్తుంది.

ఎలా చేయాలి

బినాకా ఫ్లోరైడుతో క్రమంగా పళ్లుతోమండి. ఈ ఒక్క టూత్ పేస్టులో మాత్రమే చురుకైన ఫ్లోరైడ్ మిశ్రణము-సోడియమ్ మోనోఫ్లోరో ఫాస్ఫేటు-కలిసి ఉంది. ఇంకా, అప్పుడప్పుడు పళ్ళను మీ దంతవైద్యునికి చూపించుకోండి.

బినాకా ఫ్లోరైడుతో మీ పళ్ళలోనికి అదనపు ధృఢత్వాన్ని బ్రష్ చేయండి. ఈ టూత్ పేస్టు ముఖ్యంగా పిల్లలకు ఎంతో శ్రేష్ఠం!

CIBA Cosmetics



ప్రతి ట్యూబ్‌లోను ఒక బహుమానము కలదు

మీరు మమ్మల్ని కుటుంబ స్నేహితులని అనవచ్చును

వారి ఆశలు మా ఆశలు—వారి ఆర్థిక సమస్యలు మా ఆర్థిక సమస్యలు!



పత్రోత్సవము - 1908 - 1968

పబ్లిక్ లిమిటెడ్ అకౌంటింగ్ ఆఫీసు

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(స్థాపితము 1908) రిజిస్టర్డ్ ఆఫీసు: బరోడా, ఇండియా

భారతదేశములో పరిచయ ఎదేశములలో 300 పైగా బ్రాంచీలు కలవు

Shish-BOB-12/68 (a)

గాంధీ సిద్ధాంతాలు: రాష్ట్రపతి ఉద్బోధ

(1వ పేజీ తరువాయి)

గ్రెసుపార్టీలో కోటిమంది సభ్యులను చేర్చాలని, స్వరాజ్య నిధికి కోటి రూపాయల విరాళం సేకరించాలని ఎ.ఐ.సి.సి. ఆనాడు నిర్ణయం తీసుకున్నది. కాంగ్రెసు పార్టీని భారత ప్రజలకు నిజమైన ప్రతినిధిగా చేసి స్వాతంత్ర్యం సముపార్జనపై బృహత్తర పోరాటాన్ని ప్రారంభించే లక్ష్యంతో ఎ.ఐ.సి.సి. పై నిర్ణయాన్ని తీసుకున్నది.

గ్రామీణ ప్రజలను పట్టణాలు, నగరాలలోని పేద కార్మికులను చైతన్యవంతంచేసి, పునరుజ్జీవింప జేయడానికి 20 లక్షల చరఖాలను పంచిపెట్టాలన్న మహత్తర నిర్ణయాన్ని తీసుకుని, ఆ ఉద్యమాన్ని ప్రథమంగా ప్రారంభించినదికూడా ఈ విజయవాడ పట్టణంలోనే.

పంచాయతీలను నిర్వహించాలని, మద్యపానాన్ని నిరుత్సాహపరచాలని నిర్ణయించినది కూడా ఇక్కడే.

మన గొప్ప దేశభక్తుడైన స్వర్గీయ పింగళి వెంకయ్యగారు రూపు రేఖలు దిద్ది ఇచ్చిన త్రివర్ణ పతాకాన్ని ఈ విజయవాడలోనే ఎ.ఐ.సి.సి. సమావేశం అంగీకరించి స్వీకరించింది. ఈ అపూర్వ ఘటనలు జరిగిన విజయవాడ పట్టణంలో దేశ స్వాతంత్ర్య సాధనకై మహాత్ముడు చేసిన సేవకు చిహ్నంగా స్మారక చిహ్నాన్ని నిర్మించడం ఎంతైనా సముచితం.

"ఈ స్మారక చిహ్నం అత్యంత శోభాయమానంగా ఉన్నది. నిర్భీతికి, అణకువకు ప్రతీక అయిన ఉప్పు సత్యాగ్రహం సందర్భంగా మహాత్ముడు నడిపిన దండియాత్ర ఇక్కడ మనకు స్ఫురణకు వస్తున్నది. స్వరాజ్య సాధనకై మహాత్ముడు అసంఖ్యాకంగా నడిపిన యాత్రలలో ప్రదర్శితమైన అపూర్వ శక్తిని ఆ మహనీయుని నడకలో మనం చూడగలము.

జాతిపిత అయిన మహాత్మా గాంధి సజీవ మూర్తిని స్ఫురింపజేస్తూ, మలచబడిన ఒక శిలాఫలకం ఎదుట మనం ఈ సమయంలో నిలబడి ఉన్నాము.

"ఈ మహర్షుడు మనలను బానిసత్వమనే అంధకారంనుంచి స్వరాజ్యమనే వెలుగులోకి నడిపించారు. కాని ఆ మహనీయుడు కన్న కలలకు తగిన విధంగా మనకింకా పూర్ణ స్వరాజ్యం లభించలేదు. సంపూర్ణ స్వరాజ్య లక్ష్య సాధనకు గాంధిజీ మనకు మార్గం చూపించారు.

తగినంత ఎత్తుగాను, సువిశాలంగాను ఉన్న ఈ గాంధిపర్వతం ఆశించిన ప్రయోజనాలకు అనుగుణమైన స్థానంలోనే ఉన్నది.

ముఖ్యంగా ఈ పర్వతం పట్టణ కేంద్ర భాగంలోను, రైల్వేస్టేషన్‌కు సమీపంగాను అనేక రోడ్లకు కూడలి స్థలంలోను ఉన్నది.

స్మారక చిహ్న నిర్మాణానికి పర్వత శిఖరం సముచితమైన స్థానం. 52 అడుగుల ఎత్తు కలిగి, కొన్ని మైళ్ల దూరంనుంచి చూచేందుకు వీలుగా ఉన్న ఈ స్తూప నిర్మాణోద్దేశం మెచ్చదగినది. ఈ స్మారక చిహ్నం చుట్టు ఉద్యానవనాలు, జలక్రీడా కేంద్రం, ఆదర్శవంతమైన మ్యూజియం, ఒక గ్రంథాలయం, ఉన్నత భాగంలో ఒక అబ్జర్వేటరీ, మహాత్ముడు ప్రేమించే బాలబాలికలకు పెక్కు వినోద కార్యక్రమాలు

ఒక చిన్నకొండ రైలు, మహాత్ముని జీవిత విశేషాలు తెలిపే దృశ్య శ్రవ్యయంత్ర సాధనం మొదలైన ఏర్పాట్లు చేయడానికి మీరు నిర్ణయించడం ముదావహం.

ఈ స్మారక చిహ్నానికి రూపురేఖలు దిద్దడం కృషిచేసిన వారికి నా అభినందనలు తెలుపుతున్నాను. ముఖ్యంగా ఈ స్తూపానికి నమూనా చిత్రించిన ప్రఖ్యాత చిత్ర కారులు స్వర్గీయ శ్రీ నందాలాల్ బోస్‌ను, గాంధిఫిల్ సొసైటీ కార్యనిర్వాహక సభ్యులను ఏర్పరిచిన ఈ స్తూపనిర్మాణంలో తోడ్పడిన అసంఖ్యాకులైన గాంధిజీ భక్తులకు నా కృతజ్ఞతలు.

ఒక ప్రశ్న గతంలోను ఇప్పుడూ అనేక సార్లు వేయబడుతున్నది. ఆ ప్రశ్న యిది: ఈ మహాత్ముడికి ప్రజల మనిషిగా జీవించిన మహనీయునికి, మానవ సేవయే మాధవ సేవగా జీవితాన్ని అంకితం చేసిన ఈ మహా మనిషికి ఒకరాయిలోనో లేదా ఒకలోహంలోనో స్మారక చిహ్నాన్ని రూపొందించడం తగునా? అవసరమా? ఈ ప్రశ్నకు మహాత్ముడే తన జీవిత కాలంలో పెక్కు సందర్భాలలో సమాధానం చెప్పారు.

ఒక సందర్భంలో గాంధిజి చెప్పిన మాటలను నే నిక్కడ గుర్తుచేయదలచాను.

మహాత్ముడు ఇలా అన్నారు

"మానవుని స్మారక చిహ్నం రాయి, రప్పకాదు. మానవుడు ఎవరి కోసం సేవ చేశాడో వారి జీవితాచరణలోను, స్మృతిలోను వాస్తవమైన స్మారక చిహ్నం వుంటుంది. నిధులను పేదల సంక్షేమానికి వినియోగించాలి తప్ప సోదరమానవులకోసం సేవచేసినంత

మాత్రాన ఆ వ్యక్తి విగ్రహాన్ని పాలరాతితో చెక్కి శాశ్వత చిహ్నం రూపొందించడానికి వినియోగించరాదు.

జాలిపిత పట మనుకుగల ప్రేమాభిమానాలను, భక్తి ప్రపత్తిని వెల్లడించడానికి ఖరాంటి బాహిరమైన స్మారక చిహ్నాలు అవసరమే. ఇలాంటివి ఆ మహనీయుని సంస్మరణకు, బోధనల అనుసరణకు తోడ్పడటంలో ప్రయోజనకరమైనప్రాతనే నిర్వహిస్తాయి. కానిఆయన సుహృత్తర సందేశాన్ని గుర్తించుకుని, అనుసరించడం, శక్త్యానుసారంగా అనుదిన జీవితంలో పాటించడమే నిజమైన స్మారక చిహ్నమున్న విషయాన్ని ఎవరూ మరువరాదు.

ఈ స్మారక చిహ్నం మహాత్ముని బోధనలకు అనుగుణంగా ఫునరంకితం గావడానికి శక్తివంతమైన సాధనం కాగలదనడంలో సందేహం లేదు.

మహోన్నత విజ్ఞాన శాస్త్రవేత్త అయిన అల్బర్ట్ ఐన్‌స్టీన్ మహాత్మాగాంధిని గురించి ఇలా చెప్పారు:

రానున్న తరాలవారు ఇటువంటి మహా వ్యక్తి ఈ పుడమిపై జన్మించాడని నమ్మజాలరు.

కాబట్టి ఈ శుభ సందర్భంలో భారత దేశానికేకాక, మొత్తం ప్రపంచానికి, మానవతకుకూడా శాశ్వత విలువలను కలిగించే ఆయన ఉత్తమ బోధలను గురించి స్వల్పముగా ప్రస్తావిస్తాను.

ప్రప్రథమంగా గాంధిజీ రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సంబంధమైన అన్ని రకాల ఆధిపత్యాన్ని, వ్యక్తులు, వర్గాలు ఇతరులపై సాగించే ఆధిపత్యాన్ని వ్యతిరేకించే నైతిక శాసనంయొక్క ప్రయోజనాన్ని విశ్వసించి, దానిని గురించి నొక్కి చెప్పారు. ప్రేమకు మారు పదమైన సత్యాహింసలపై ఆధారపడే కార్యాచరణను గురించికూడా ఆయన నొక్కి పేర్కొన్నారు.

దయాగుణానికి ఆయన అత్యంత ప్రాధాన్యత నిచ్చారు. అతి బీదవారు, నిమ్న తరగతివారికి సరైన న్యాయం కలుగజేయడానికి ఆయన సూచించిన ప్రజాస్వామ్యం హామీ ఇస్తున్నది. అత్యంత నిమ్న వర్గానికి చెందిన వ్యక్తికి ప్రయోజనం చేకూరడమే ఒక సంస్కరణ మంచిదా, కాదా అన్నదానికి పరీక్ష అని ఆయన అభిప్రాయం. కుటీరాల్లు, నిరక్షరాస్యులైన లక్షలాది ప్రజానీకం జీవన ప్రమాణాలు, సంస్కృతి ప్రమాణాలు పెరుగు పరచే స్వరాజ్యం కావాలని ఆయన ఆశించారు.

సర్వమత సమైక్యత ఆవశ్యకతను ఆయన విశ్వసించారు. అన్ని ఉత్తమ మత సంప్రదాయాలను సమానంగా గౌరవించాలని, పరమత సహనాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.

ప్రపంచంలో మేధావంతులు సంపద దృష్ట్యా తనకు కావలసిన దానికంటే ఎక్కువ పొందిన ప్రతి వ్యక్తీ, తక్కువ హక్కులు పొందేవారికి ధర్మకర్త అని, తనకు గల సంపదలను సోదర ప్రజానీకానికి సహాయంగా వినియోగించాలని ఆయన వాంఛించారు. ఇవి ఆయన ఇతర బోధలు ప్రస్తుత పరిస్థితులలో అత్యంత ఆవశ్యకములైనవి. మనం



విజయవాడలో గాంధిపర్వతంపై మహాత్ముని స్మారక స్తూపాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా రాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్ ప్రసంగిస్తున్న దృశ్యం. ప్రక్కన ఆసీనులై ఉన్నవారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి.

రాష్ట్రపతి డా. జాకిర్ హుస్సేన్ విజయవాడ విచ్చేసిన సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో దిగినప్పుడు తీసిన చాయాచిత్రం. ఎడమవైపు రాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్, రాష్ట్ర గవర్నర్ ఖండూభాయ్‌దేశాయ్, కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వారిపక్కన శ్రీమతి రాధమ్మ, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. కోటేశ్వరరావు ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు

ఈ బోధలను ఆచరించగలిగితే నేడు మనం ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యలను పరిష్కరించగలిగి, మనఉత్తమ సంప్రదాయాలకు తగిన సౌభాగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకొనగలం.

మహోన్నత లక్ష్యాలతో ఎంతో ఉత్సాహంతో ప్రారంభించే మన పెక్కు కార్యక్రమాల నిర్వహణ విషయంలో మనం తరచుగా నిర్లక్ష్యం చూపడం, వాటి దైనందిన ప్రయోజనం ఆశించినంత తీవ్రంగా లేకపోవడం మాత్రమే వీటిలోని బలహీనత.

నిజలింగప్ప చేసిన గ్రంథాలయ ప్రారంభోత్సవం

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ ఇంగ్లీషులో ప్రసంగించారు: "ప్రపంచం ప్రస్తుతం పెద్ద సవాలు నెదుర్కొంటోంది. నిర్మాణాత్మకమైన అహింసాత్మక శాంతి సాధించాలో లేక హింసా విధ్వంసక ప్రాబల్యం సమకూర్చుకోవాలో తేల్చుకోవలసి వుంది. మరణ ఆయుధాలు తయారు చేయటానికి పెద్దపెట్టున ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొందరంతా అణుబాంబు సమూహం తయారు చేసి సిద్ధంగావున్న దేశాలు వున్నాయి.

"అమెరికా, రష్యా, చైనాలు యిప్పటికే యీ మరణ ఆయుధాలను తన గుప్పిటిలో పెట్టుకున్నాయి. అంతటితో ఆగుతుందా?

"మతంద్వారా, విజ్ఞానంద్వారా, పరిశోధన ద్వారా మనం తరతరాలుగా సాధించుకున్న సాంస్కృతిక సంపదంతా నాశనం అయిపోయే ప్రమాదాన్ని మనం ఎదుర్కొంటున్నాం.

"ఇటువంటి పరిస్థితి తయారు అవుతున్న సమయంలో గాంధిజి తన అహింసా నాదాన్ని పూరించాడు. పరిస్థితులను అదుపాజ్ఞలో చేసుకున్నారు. అణుశక్తి మానవ వికాసానికా లేక మానవవినాశనానికి అని విచారణ చేశాడు. వినోబా అనేక పర్యాయాలు విజ్ఞానానికి తత్వ విచారణకు సమన్వయం సాధించాలని అంటుండేవారు. ఈ కృషిలో గాంధిజి బోధనలు మనం ఎంతవరకునినియోగించు కుంటేఅంతగా మనం బాగుపడగలం. గాంధిజి ఒక మన మతతత్వాన్ని గురించేగాదు బోధించింది. ఇతర తత్వాన్నిటిని ఆయన అనుసరించేవాడు. సకల మత తత్వసార సమన్వయాలు ఆయన సాధించి మనకు ప్రసాదించాడు. దీన్ని సామాన్య మానవుని సేవకై వినియోగించాడు.

"ఇన్నితత్వాలకుమతాలకు చెందిన గ్రంథాలు యీ గ్రంథాలయంలో వుండాలి. చిన్న పిల్లలకు గాంధి బోధించిందిస్తూ విన్న పుస్తకాలు వుండాలి. వారికి నచ్చిన్న లంబడాలి. ఈ గ్రంథాలయం ఆ విధంగా పిల్లల్లో, పెద్దల్లో గాంధిజీ తత్వం ప్రచారం చేసే ప్రచారకేంద్రంగా వుండగలదనిలభిస్తున్నాను."

శ్రీ నిజలింగప్ప తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, "ఈ ప్రాంతం అంతా ఎంతో మనోహరంగా, నేత్రానందంగా అందంగా వుండాలి. స్తూపాలు, గ్రంథాలయాలు వున్నా లేకపోయినా యిక్కడ అనేక రకాల చెట్లు నాటబడాలి. అనేక రకాలపూలమొక్కలు నాటించాలి. ప్రకృతి సంపదంతా యిక్కడ పుంజించాలి. గాంధిజి అందాన్ని ఆరాధించేవాడు. మనం, మనంజీవించే భూమిని అందారాణిగా రూపొందించుకోవాలి. సామాన్యునికి పోయిని, శాంతిని కలిగించాలి. చెట్లు, పూలు అంటే నాకు చాలా యిష్టం. అందువల్ల యీ కొండమీద అనేక రకాలచెట్లు నాటడానికి పూలు పూయించటానికి 250 రూపాయలు విరాళం యిస్తున్నాను" అన్నారు.

గాంధిస్తూపం విషయం ప్రస్తావించి "ఈ స్తూపం దేనికోసరం. గాంధిజీ దేని కోసరం జీవించాడు. దేనికోసరం ఆయన జీవితాన్ని త్యాగం చేశాడు. శ్రీలాల్ బహదూర్ శాస్త్రి ఈ స్తూపానికి శంకుస్థాపనచేశాడు. మహత్తరమైన పరిపాలనాధురీణుడు ఆయన. గాంధి స్తూపాన్ని ఆవిష్కరించటానికి ఈనాడు భారతమాత బిడ్డలలో జ్యేష్ఠుడు, రాష్ట్రపతి శ్రీ జాకీర్ హుస్సేన్ రావడం మన కందరికి గర్వకారణం. ఆయనకు మన మెంతో ఋణపడి వున్నాం" అని తమ ప్రసంగాన్ని ముగించారు.

బ్రహ్మానంద రెడ్డి

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలుగులో గంభీరంగా ప్రసంగించారు.

"గాంధిజీ పిల్లలంటే అతి చనువుగా, స్నేహంగా వుండేవారు. పిల్లలకుగాంధి తాతంటే మహాప్రీతి. ఇక్కడ బాలబాలికలకు వినియోగపడే రైలు వేస్తున్నారు. దాని ఖర్చంతా ఆంధ్ర ప్రభుత్వం భరిస్తుంది. అది బహుశా 20 వేలు అని అంచనా" అని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఈపర్వత అభివృద్ధికి కృషి చేసిన డాక్టర్ కె. ఎల్. రావు, గాంధి స్మారకనిధి సభ్యులు, గాంధి పర్వత సభ్యులను అభినందించారు.

"గాంధి శత జయంతి అంటే అన్ని జాతులవారికి, అన్ని మతాలవారికి, అన్ని వర్గాల వారికి సంబంధించింది. పంచవర్ష ప్రణాళికల ద్వారా వారికి ఉపయోగపడే కొంత కృషి జరుగుతోంది. ప్రణాళికలకు సంబంధం లేకుండా కొంత ప్రత్యేక కృషి కూడ జరుగుతోంది. ప్రణాళిక ద్వారా కొన్ని వేల రూపాయల ఖర్చుతో కృషి జరుగుతోంది. అందులో కొంత భాగంగా గాంధి శత జయంతి కార్యక్రమం కూడా పరిగిలే విశేషమేమిలేదు.

"ఈ శత జయంతి సందర్భంలో కొన్ని ప్రధాన విషయాలు మనం గమనించాలి. నేడు ప్రపంచం అంతా హింసాయుత వాతావరణంతో కలుషితం అయిపోతుంది. అసలు మానవుడు మనిషిగా లేకపోతే హింసాభావం ప్రబలుతోంది. అందువల్ల ప్రజాబాహుళ్యం మీద గాంధిజీ ప్రభావం ఎంతగా పడింది, ఎంతగా పడలేదు అని మనం గమనించుకోవాలి. ప్రజల ఆచరణ, నడవడి అటుంచి ప్రజల ఆలోచనలోనేహింస వున్నప్పుడుశతవాతావరణాన్ని అంతా మార్చటానికి గాంధిజీ జన్మించిన భారత దేశమే మార్గ దర్శకత్వం వహిస్తుందని ప్రపంచం ఎదురుచూస్తోంది.

అందుకు మనం ఏమి చేయాలి. అస్పృశ్యత, పారిశుద్ధ్యంవంటి విషయాలలో యువకులు ఎంతవరకు వినియోగ పడతారు. ప్రతి జిల్లాలో కనీసం 100 గ్రామాలలో నైనా హరిజన వాడలలోకి వెళ్లి మురికిని పోగొట్టి పరిశుభ్రత నెలకొనగల్గేటట్లు చేయగలమా! కార్మికులు రాజకీయాలకు, పార్టీలకు దూరంగా వుండి కార్మికుల వాడలను శుభ్రపరుచుకోటానికి ఎంతవరకు మనం వినియోగించుకోగలం.

"పేదరికం మీద గాంధిజీ ప్రభావం మనం వెదజల్లాలి. చిన్న చిన్న గ్రంథాలద్వారా, కరపత్రాల ద్వారా భారీ యెత్తున ప్రచారం జరగాలి. ఈ కలుషిత వాతావరణం మార్చటానికి సంఘం యావత్తు కదలాలి. కలిసి కృషి చేయాలి. జనసామాన్యం అంతా కదలాలి.

రాష్ట్రపతి డా. జాకిర్ హుస్సేన్ విజయవాడ విచ్చేసిన సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో దిగినప్పుడు తీసిన చాయాచిత్రం. ఎడమవైపు రాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్, రాష్ట్ర గవర్నర్ ఖండూభాయ్‌దేశాయ్, కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వారిపక్కన శ్రీమతి రాధమ్మ, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. కోటేశ్వరరావు ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు

"గాంధి జయంతి ఉత్సవాలు ఈ ఒక్క సంవత్సరంతోనే ఆగిపోనక్కరలేదు. సంఘం మొత్తం మీద పెద్ద సంచలనం కలిగి ఆయన జీవిత ప్రభావం ముద్రాంకితం కావాలి. ఈ ప్రయత్నంలో ఈనెల 23, 24 తేదీలలో హైదరాబాద్‌లో పెద్ద సమావేశం జరగబోతోంది. అందులో పెద్ద మేధావులు, తత్వవేత్తలు, ప్రజా సేవకులు పాల్గొంటున్నారు, అసలు గాంధిజీ కార్యక్రమం ఆంధ్రదేశంలో జరిగినట్టుగా ఇతర రాష్ట్రాలలో జరగలేదు అన్నారు. ఈ కొండమీద చెట్లు వేయించే కార్యక్రమానికి ఆయన స్వంతంగా 1000 రూపాయలు విరాళం ప్రకటించారు.

ఈ కార్యక్రమం శ్రీ కొణకంచి సూర్యనారాయణ అవధానులు, నిమ్మగడ్డ వెంకట సుబ్బారావుగార్ల వేద పఠనంతోను, తరువాత ఖురాన్, బైబిల్ పఠనంతో ప్రారంభమయింది

రాష్ట్రపతికి గాంధి స్మారక నిధి సభ్యులను శ్రీయుతులు కోదాడి నారాయణరావు, డాక్టర్ ఎం. వి. కృష్ణారావు పాటూరి నాగభూషణం పి. పరశురామయ్య మొదలగువారిని పరిచయం చేశారు.

ఆంధ్రప్రదేశ్ గాంధి స్మారకనిధి అధ్యక్షులు డాక్టర్ మేల్కొటే స్వాగతం చెపుతూ, విజయవాడను గాంధిజీ స్తూపం నెలకొలిపే కేంద్రాలలో ఒకటిగా నిర్ణయించడానికి గల కారణాలకు వివరించారు. గాంధి స్మారక నిధినుండి ఈ కృషికి 1 లక్ష రూపాయలు విరాళం ఇవ్వటం జరిగింది అని వివరించారు.

భారతదేశ దాస్య విముక్తికి విప్లవం అవసరమనే భావం దేశంలో 1917 లో బయలుదేరిందని, గాంధిజీ 1919 లో వచ్చి పరిణామక్రమ భావాన్నివ్యాప్తం చేశాడని పేర్కొన్నారు.

ఈ పర్వతంమీద ఒక పిల్లల పార్కు, పిల్లల మ్యూజియం. పిల్లల రైలు, కాంతి శబ్ద ప్రసార యంత్రాంగం, గ్రంథాలయం ఏర్పాటు అవుతాయి అని వివరించారు.

గాంధి పర్వత సంఘ కార్యదర్శి శ్రీ ఎం ఫణిభూషణరావు తమ ప్రసంగంలో, ఈ కృషికి దోహదం చేసిన దాతల పేర్లు ప్రకటించారు.

ఈ పర్వత నిర్మాణం చేసిన శ్రీ ముక్కామల నాగభూషణం ఈ కొండమీద ఒక తోటలను నిర్మించటానికి వాగ్దానం చేశారని ప్రకటించారు.

శ్రీ జె. హెచ్. తారాపూర్ ఇదివరలో 20 వేల రూపాయలు విరాళం యిచ్చారని, ఇప్పుడు మరో 20 వేల రూపాయల విరాళం ప్రకటిస్తున్నారని, శ్రీ బి. ఆర్. జోషి 10 వేల రూపాయలు, శ్రీ బి. హనుమంతరావు 5 వేల రూపాయలు విరాళం ప్రకటించారు.

డాక్టర్ కె. ఎల్. రావు వందన సమర్పణ చేస్తూ, ఈ పర్వత నిర్మాణ ఆశయాన్ని వివరిస్తూ ప్రజా సామాన్యంలో గాంధి జీవిత సంకల్పాన్ని వ్యాప్తం చేయటం పిల్లలను గాంధి మార్గంలో నడచటం ప్రధానమన్నారు. స్తూప నిర్మాణం ప్రపంచ ప్రఖ్యాత వెంటచింతల పాలరాయితో జరిగిందనీ పేర్కొని ఈ పర్వత నిర్మాణ కృషికి ముఖ్యంగా దోహదం చేసిన శ్రీయుతులు ముక్కామల నాగభూషణం మల్లాది, ఫణిభూషణరావుగార్లకు కృతజ్ఞత ప్రకటించారు.

గన్నవరంలో ఘన స్వాగతం

భారత రాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ నేటి ఉదయం భక్కదకు వచ్చారు. ఆయన ప్రయాణం చేస్తున్న భారత వైమానిక దళం విమానం సరిగ్గా 10.05 గంటలకు గన్నవరం విమానాశ్రయంలో దిగింది.

విమానంలో రాష్ట్రపతితోపాటు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీమతి రాధమ్మా బ్రహ్మానందరెడ్డి శ్రీ ఖండూభాయ్ దేశాయ్ కుమార్తె మణిబెన్ ప్రభృతులు వచ్చారు.

రాష్ట్రపతికి గన్నవరం విమానాశ్రయంలో కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి డా. కె. ఎల్. రావు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం, కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్దుల్ సలామ్‌ఖాన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకర్‌రావు ప్రభృతులు ఘనమైన స్వాగతం యిచ్చారు. రాష్ట్రపతిని పుష్పమాలాలంకృతుని చేశారు. ఆ తరువాత విమానాశ్రయంలో ప్రత్యేకం చేయబడిన శామియానాలో పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు నార్ల వెంకటేశ్వరరావు, చైతన్య అంకినీడు ప్రసాద్, మాగంటి అంకినీడు, శాసన సభ్యులు శ్రీయుతులు టి. వి. ఎస్. చంద్రమౌళిరావు, ఎం. ఆర్. అప్పారావు, ఆర్. బి. శేషయ్య శ్రేష్ఠి, సి హెచ్. వెంకట్రావు, మరుపిళ్ళచిట్టి, పి. హెచ్. పాండురంగారావు, కె. సోమేశ్వరరావు, ఎ. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వరరావు, శ్రీమతి మనుమూరి కనూరీదేవి, శాసన మండలి సభ్యులు శ్రీయుతులు ఘంటా కృష్ణమూర్తి, అప్పికట్ల జోసెఫ్, కె. కోటేశ్వరరావు, శ్రీమతి వి. కమలకుమారి, కృష్ణా జిల్లా సెషన్స్ న్యాయమూర్తి శ్రీ పి. ఎస్. అనంత్, అడిషనల్ జడ్జి శ్రీ పి. రంగారెడ్డి, విజయవాడ డివిజన్ రైల్వే సూపరింటెండెంట్ శ్రీ ఆర్. శ్రీనివాస్, విజయవాడ స్పెషల్ ఆఫీసర్ శ్రీ కె. మాధవరావు, ఆదాయం పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ బి. కృష్ణమూర్తి, సబ్ కలెక్టర్ శ్రీ పి. వి. రావు, నూజివీడు ఆర్. డి. ఓ. శ్రీ ఆర్. కోదండరామిరెడ్డి, పి. డబ్ల్యు. డి. సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ కె. గోపాల్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు, కంకిపాడు సమితి అధ్యక్షుడు శ్రీ వి. పూర్ణచంద్రరావు ప్రభృతులను రాష్ట్రపతికి పరిచయం చేశారు.

పరిచయాలు ముగిసిన తర్వాత డాక్టర్ జకీర్ హుస్సేన్ పది నిముషాలు విశ్రాంతి తీసుకుని, కారులోవిజయవాడకు బయల్దేరారు. దారి పొడవునా వందలాది మంది ప్రజలు రోడ్డుకు ఇరువైపులా బారులు తీరి నిలబడి జేజేలు పలికారు. కొన్ని చోట్ల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు యూనిఫారాలు ధరించి నిలబడి రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, గవర్నర్‌లకు స్వాగతం పలికారు. రాష్ట్రపతిని చూడడానికి వచ్చిన జనంతో బీసెంటురోడ్డు కిట కిట లాడిపోయింది. పోలీసుల గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

కేంద్రం వైఫల్యం: రంగా విమర్శ

(1వ పేజీ తరువాయి)

కూడా ఆయన ప్రస్తావించారు.

జాతీయ సమైక్యతకు ఎవరైనా లంగరోధం కలిగిస్తున్నారంటే, అది ఇందిరాగాంధీ ప్రభుత్వమేనని శ్రీ రంగా ప్రకటిస్తూ, వాస్తవమైన జాతీయ సమైక్యత సాధించబడాలంటే మరింత దేశభక్తి పూరితము, జాతీయ ప్రాతినిధ్యము గలిగినది, కృతనిశ్చయంతో వుండే ప్రభుత్వం కావాలన్నారు.

విదేశాంగ విధానాన్నిగురించి ఆయన ప్రస్తావిస్తూ, ఈ విధానంలో తీవ్రమైన మార్పులు అవసరమని తన పార్టీ కోరుతున్నదని అన్నారు.

విబంధ విధానం రద్దు చేయాలని తమ పార్టీ వాంఛిస్తున్నదని ఆయన చెప్పారు. "అమెరికా, రష్యాల మధ్య సయోధ్య దృష్ట్యా ఈ విధానం పాతబడిపోయిందని, భారత్‌పై చైనా దురాక్రమణ, మన పవిత్ర భూభాగాలను అన్యాయంగా ఆక్రమించుకోవడం దృష్ట్యా ఈ విధానం ప్రమాదకరమని ఆయన అన్నారు.

"ప్రస్తుత పరిణామాలను బట్టి ఇందిరా గాంధి ప్రభుత్వం భారత్‌ను రష్యాకు ఉపగ్రహంగా చేసిందన్న విషయం స్పష్టమవుతున్నది. తాష్కెంట్ ఒప్పందం నాటినుంచి అమెరికా, ఇతర పశ్చిమ రాజ్యాలు భారత్ రష్యా ప్రభావంలో పడినట్లు భావిస్తున్నవి. అందువల్ల భారత్ సోవియెట్ ప్రభావం నుంచి విముక్తం కావాలన్నది మా పార్టీ విధానం" అని శ్రీ రంగా ప్రకటించారు.

రాజ్ బహదూర్ గౌర్ నిరశన దీక్ష విరమణ

కొత్తగూడెం, అక్టోబరు 6: అయిదు రోజులుగా సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజరు ఆఫీసు ఎదుట నిరవధిక నిరాహారదీక్ష సాగిస్తున్న సింగరేణి బొగ్గుగని కార్మికుల యూనియన్ అధ్యక్షులు డాక్టర్ రాజ బహదూర్ గౌర్ మొ రాత్రి నిరాహార దీక్ష విరమించారు.

విరవ పంటలకు ఇంతకు ముందులేని సరికొత్త రకమైన రక్షణ!



టాటా పైసన్ ఉత్పత్తి

రోగోర్ మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమిసంహారిణి

రోగోర్, అనేక పంటలకు ఇంతకుముందులేని సరికొత్త రకమైన రక్షణ నిస్తుంది. ఆకులు, పేళ్ల ద్వారా అది పీల్చుకోబడి మొక్క యొక్క పసరు ప్రవాహములోకి పోవును. అక్కడ అది రెండు వారములు వుంటుంది. ఈ సమయంలో మొక్క యొక్క పసరు త్రాగే ఏ చీడ క్రిములైనా నశిస్తాయి. రోగోర్ సురక్షితమైన క్రిమి సంహారిణి—మనుష్యులకు హానికరమైనది కాదు.

టాటా పైసన్ ఇండస్ట్రీస్ అత్యంత విస్తృతమై, అత్యధిక ప్రభావమైన క్రిమి సంహారిణులను చేయుదురని భారతీయ వ్యవసాయదారులకు పూర్తిగా తెలిసిన విషయమే. భారతదేశములో రోగోర్‌ను తయారు చేయుటకు వారు క్రొత్త ఫ్యాక్టరీని నిర్మించిరి.

రోగోర్ వాడండి—మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమి సంహారిణి—మీ మిరప పంటల మీద...అత్యధిక, మంచి పంటలను పొందుదురని నిశ్చయపరచుకోండి.

ROGOR

ROGOR is a registered trade mark of Montecatini, Milan, Italy.

భారతదేశమంతటా రాలీస్ ఇండియా లిమిటెడ్ నుండి లభిస్తుంది

యి ణ ం

శ్రీ కె. నిత్యనారాయణ B.E., M.E., PH.D. గారు ఇంజనీరుగారి ధర్మపత్నియు, శ్రీ తల్లిగారైన శ్రీమతి పుష్పమ్మ గారు తేదీ 30-9-68న తేదీరాత్రి స్వర్గస్థులైనారు. వారి ఆత్మకు శాంతి కలుగునాని, మామిడి వారితోటల్లో, డి.ఆర్.కె. సాంబాబు.

కొత్తగా వచ్చింది!

జాన్సన్స్* బేబీ పౌడర్ 'జూనియర్' ప్యాక్‌లో లభిస్తోంది

వీలైన సైజు! సరసమైన ధర!



ఇప్పుడు, జాన్సన్స్ బ